మనం

నల్లగొండ

సూర్యాపేట యాదాద్రి భువనగిరి

మంగళవారం | 2 | జనవరి | 2018 | పేజీలు : 16



గ్రామాల్లో

ఏరులై పారుతున్న మద్యం


వీధి వీధికో బెల్టు దుకాణం

- ఎక్కడైనా విరివిరిగా దొరుకుతున్న మద్యం....
- పెడదారి పడుతున్న యువత
- ఆర్థికంగా చితికిపోతున్న కుటుంబాలు..
- అధిక ధరలతో మందుబాబుల జేబులకు చిల్లు ...
- నిద్రమత్తులో,కాసులమత్తులో జోగుతున్న ఆబ్కారీ శాఖ అధికారులు ..

అడ్డగూడూరు మనం న్యూస్ :

అడ్డగూడూరు మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాలలో మద్యం ఏరులై పారుతుంది. ఎక్కడైనా ఏ సమయంలోనైనా మద్యం విరివిరిగా దొరుకుతుంది.అడ్డగూడూరు మండల కేంద్రంతో పాటు మేజర్ గ్రామాలల్లో డబ్బుల ఏటియం ఒక్కటి కూడ అందుబాటులో లేకపోయిన మద్యం – మిగతా 2లో..

ఈ ఏడాది కొత్త సందడి



శుభాకాంక్షలు తెలుపుతున్న గండూరి పావనికృపాకర్

- ఉదయం నుంచే మంత్రికి శుభాకాంక్షలు
- రెండు పడకగదుల ఇండ్లకు శంకుస్థాపన
- మంత్రిని కలిసిన నాయకులు, అధికారులు, కార్యకర్తలు
- పేటలో మంత్రి పర్యటన

– వివరాలు 2లో..



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- 24గంటల విద్యుత్ సరఫరా
- మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

– వివరాలు మధ్య పేజీలో..


ప్రియుడితో కలిసి భర్తను చంపిన భార్య

- అక్రమ సంబంధం పెట్టుకొని హతమార్చిన వైనం
- పోలీసుల అదుపులో నిందితులు

– వివరాలు 13లో..







సొంతింటి కల.. నెరవేరేనా ?

డబల్ బెడ్‌రూం ఇండ్లపై పేదల ఆశలు

పేద ప్రజలకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా డబల్ బెడ్‌రూం ఇండ్ల పథకాన్ని 2015లో నల్లగొండ ఉమ్మడి జిల్లాలోని సూర్యాపేటలో శంకుస్థాపన చేసి ఇటీవల గృహప్రవేశాలు కూడా చేశారు. కాని నల్లగొండ జిల్లాలో మాత్రం నేటికి ఎక్కడ కూడా పనులు పూర్తి కాలేదు. నల్లగొండ జిల్లాలోని ఒక్కో నియోజక వర్గానికి 400 చొప్పన 2065 గృహాలను మాత్రమే కేటాయించగా, రెండవ విడతలో అసెంబ్లీ నియోజకవర్గానికి వెయ్యి చొప్పన జిల్లాకు 6000 రెండు పడక గదులు మంజూరు చేసినా అవి పూర్తికాలేదు. పేదలు సొంతింటి కలను నెరవేర్చుకుంటామని కొండంత ఆశతోఎదురు చూసిన నిరాశే మిగిలింది.

- పునాది స్థాయిలోనే నిర్మాణాలు
- నిధులు మంజూరు చేసినా ముందుకు రాని కాంట్రాక్టర్లు
- ముందుకు సాగని పనులు
- కొత్త సంవత్సరంలోనైన ఆశలు నెరవేరేనా!

నల్లగొండ, మనం ప్రతినిధి :

మొదటి విడుతనే పూర్తికాలేదు. రెండు విడుతలుగా డబల్ బెడ్‌రూం ఇండ్లను మంజూరు చేశారు. పూనాది స్థాయిలోనే డబల్ బెడ్‌రూం నిర్మాణాలు ఉండటంతో పేద ప్రజలు ఇండ్ల కోసం ఎదురు చూస్తున్నారు. పలు ప్రాంతాల్లో స్థలాలను గుర్తించే పనిలోనే ఉన్నారు. దీనికి తోడు కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో మరింత ఆలస్యమవుతోంది. దీంతో పనులు ప్రారంభించడంలో ఇటు అధికారులు అటు ప్రజా ప్రతినిధులు విఫలమయ్యారనే విమర్శలు – మిగతా 2లో..

సొంతింటి కల.. నెరవేరేనా ?

మొదటి పేజీ తరువాయి..

వినిపిస్తున్నాయి. మొదటి విడుతలోనే పనులు ఇంకా పూర్తి కాకపోవడంతో లబ్దిదారులు నిరాశకు గురవుతున్నారు. నల్లగొండ జిల్లాలోని దేవరకొండ నియోజక వర్గంలోని గ్రామీణ , పట్టణ ప్రాంతాలకు వెయ్యి ఇండ్లు మంజూరయ్యాయి. గ్రామీణ ప్రాంతాల్లో 5 లక్షల 4 వేల రూపాయలకు, పట్టణ ప్రాంతంలో 5 లక్షల 30 వేల రూపాయలకు డబల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం భావించింది. ఆరేటుతో కాంట్రాక్టు పనులు అప్పగించేందుకు టెండర్లు రోడ్ల భవనాల శాఖ ఆధ్వర్యంలో టెండర్లను పిలిచారు. ఇప్పటి వరకు పలుమార్లు టెండర్లు పిలిచిన ఏ కాంట్రాక్టరు ముందుకు రావడం లేదు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకు భవన నిర్మాణం సామాగ్రి కూడ రాదని, కూలీల వేతనం, ఇతర ఖర్చులు ఎక్కువై నష్టాల్లో కూరుకు పోవాల్సి వస్తుందని కొందరు కాంట్రాక్టర్లు టెండర్లను దక్కించుకోవడానికి ముందుకు రావడం లేదని తెలుస్తోంది. ముందుకు వచ్చిన వారైన పనులు త్వరితగతిన చేపట్టడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లాలో మిర్యాలగూడ నియోజక వర్గంలో మొదటి విడుతలో 240 గ్రామీణ, 160 పట్టణ ప్రాంతంలో మంజూరు కాగా, రెండవ విడుతలో గ్రామీణ ప్రాంతంలో 600, పట్టణ ప్రాంతంలో 400ల గృహాలు మంజూరయ్యాయి. మునుగోడు నియోజక వర్గంలో రెండవ విడుతలో వెయ్యి గృహాలు మాత్రమే మంజూరయ్యాయి. నాగార్జునసాగర్ నియోజక వర్గంలో మొదటి విడుతలో 400, రెండవ విడుతలో వెయ్యి మంజూరు కాగా, నకిరేకల్‌లో మొదటి విడుతలో 400, రెండవ విడుతలో వెయ్యి, నల్లగొండ నియోజక వర్గంలో మొదటి విడుతలో గ్రామీణ ప్రాంతంలో 240, పట్టణ ప్రాంతంలో 160, రెండవ విడుతలో గ్రామీణ ప్రాంతంలో 600, పట్టణ ప్రాంతంలో 400లు మాత్రమే మంజూరైనట్లు సమాచారం. మొత్తం 2060 గృహాలు మంజూరు కాగా, 1505 గృహాలకు టెండర్లు పిలువగా 770 ఆమోదించారు. ఇందులో 415 గృహాలు నిర్మాణం ప్రారంభించగా, 106 బేస్‌మెంట్ స్థాయిలో, 33 ఫిల్లర్ల స్థాయిలో, 20 ఇండ్లు గోడల నిర్మాణాలు మాత్రమే జరిగాయి. ఎక్కడ కూడ రెండు పడకల గదుల నిర్మాణాలు పూర్తి కాలేదు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన డబల్ బెడ్‌రూం ఇండ్ల పథకం పేద ప్రజలకు వరంలా భావించారు. తమ సొంతింటి కలను ఈ పథకం పూర్తి చేస్తుందని కొండంత ఆశ ను పెంచుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం హాయంలో తప్పకుండ ఈ పథకం విజయవంతం అవుతుందని తామందరం ఒక ఇంటి వారమవుతామని ప్రజలు భావించారు. అందుకు అణుగనంగా తెలంగాణ ప్రభుత్వం పెద్ద ఎత్తున డబల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేసిన కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదని పలువురు మేధావులు పేర్కొంటున్నారు. మొదటి విడుతలో మంజూరైన గృహాలకే నేటికి పనులు పూర్తిస్థాయిలో ప్రారంభించక పోవడంతో అటు ప్రజా ప్రతినిధులు ఇటు అధికార యంత్రాంగం విఫలం కావడంతో పేదల ఆశలు నిరాశలు అవుతున్నాయి.



శుభాకాంక్షలు తెలుపుతున్న కలెక్టర్ కె. సురేంద్రమోహన్, మున్సిఫల్ ఛైర్మన్ ప్రవళిక ప్రకాశ్,మంత్రికి కేక్ తినిపిస్తున్న ఎస్పి ప్రకాశ్‌జాదవ్

ఈ ఏడాది కొత్త సందడి

సూర్యాపేట, మనం ప్రతినిధి : పేద ప్రజలకు రెండు పడకగదుల ఇండ్ల నిర్మాణం ప్రభుత్వ నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర విద్యుత్, దళిత అభివృద్ధి శాఖల మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం 6గంటల నుండి కొత్త సంవత్సర వేడుకలను తన నివాసంలో ఘనంగా నిర్వహించుకున్నారు. అధికారులు, నాయకులు, కార్యకర్తలతో ఇళ్లు కిటకిటలాడింది. కొత్త సంవత్సరం వేళ సందడి పెరగడంతో నాయకులు, కార్యకర్తలు ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో పాటు సూర్యాపేట కలెక్టర్ కె. సురేంద్రమోహన్, ఎస్పి ప్రకాశ్‌జాదవ్, జెసి సంజీవరెడ్డి, సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక ప్రకాశ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వై. వెంకటేశ్వర్లు

కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఏర్పాటుచేసిన కేక్‌ను మంత్రి కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆత్మకూర్(ఎస్) మండలం తుమ్మలపెన్‌పహాడ్ పరిధిలోని కిష్టసముద్రం శివారు గ్రామంలో 60రెండు పడకగదుల ఇళ్లకు శంకుస్థాపన చేశారు. సుమారు రూ.3.20కోట్ల విలువైన ఇండ్లను నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి కసగాని లక్ష్మి, సర్పంచ్ మంగమ్మ, మార్కెట్ కమిటి వైస్‌చైర్మన్ కాకి కృపాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు....

మంత్రి నివాసంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి నాయకులు, కార్యకర్తలు ఇంటి వద్దకు చేరుకున్నారు. జిల్లా అధికారులు, కార్యకర్తలు పుష్పగుచ్చాలు, క్యాలెండర్ ఆవిష్కరణలు, కేక్‌కటింగ్‌లతో మంత్రి నివాసం కిటకిటలాడింది. వివిధ ఉపాధ్యాయ సంఘాలు క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరించారు. పబ్లిక్‌క్లబ్ కార్యదర్శి కట్కూరి గన్నారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపిపిలు, జెడ్పిటిసి సభ్యులు మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు నెమ్మాది భిక్షం, శెనగాని రాంబాబుగౌడ్, ఉప్పల ఆనంద్, మొరిశెట్టి శ్రీనివాస్, గండూరి పావని కృపాకర్, తహశీల్దార్ మహామూద్ అలీ, డిఎంహెచ్‌వో తండు మురళీమోహన్, గునగంటి రాములు, బడుగుల లింగయ్య, నగేష్, నూకల మధుసూదన్‌రెడ్డి, వెంపటి గురూజీ, తప్పెట్ల శ్రీరాములు, రౌతు నర్సింహ్మారావు, దశరథ, పుట్టా కిషోర్, పలు మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, విద్యార్థి సంఘాల నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

మున్సిపల్ వైస్‌చైర్మన్ ఆధ్వర్యంలో...

మున్సిపల్ వైస్‌చైర్మన్ నేరేళ్ల లక్ష్మి ఆధ్వర్యంలో మంత్రి జగదీశ్‌రెడ్డి సమక్షంలో కేక్‌కట్‌చేశారు. శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పిండి వనజా, వర్దెల్లి శ్రీహరి, గోదల భారతమ్మ, పోలెబోయిన రాధిక, గండూరి రమేష్, షేక్ తాహేర్, అనుములపురి రామకృష్ణ, అనంతుల మల్లీశ్వరి, టిఆర్‌ఎస్ జిల్లా నాయకులు గోదల రంగారెడ్డి, నేరేళ్ల మధు, బీరవోలు శేఖర్‌రెడ్డి, కుంభం నాగరాజు, దశరథ, మార్కెట్ డైరెక్టర్ సల్మా, రాచూరి రమణ, బంగారు పద్మ తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘం ఆధర్యంలో ....

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో గౌడ ఉద్యోగుల సంఘం నాయకులు మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు కె. రాధాకృష్ణ, కార్యదరిశ బెల్లంకొండ రాంమూర్తి, నాయకులు గునగంటి సత్యనారాయణ, దేశగాని పాపయ్యగౌడ్, శెనగాని రాంబాబుగౌడ్, కెక్కిరేణి నాగయ్యగౌడ్, గిరిగౌడ్, యాకయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యం

ఏటియంలు మాత్రం పదుల సంఖ్యలో అందుబాటులో ఉంటున్నాయి.గ్రామాల్లోని కిరాణ దుకాణాలే బెల్టు షాపులుగా మారిపోయాయి.గ్రామాల్లో ఉదయం 7 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు మద్యాన్ని విక్రయిస్తూ బెల్టుషాపుల నిర్వహకులు తమ వ్యాపారాన్ని జేరుగా సాగిస్తూ సొమ్ముచేసుకుంటున్నారు.కొన్ని బెల్టుషాపుల వద్దే సిట్టింగ్ ఏర్పాటు చేయడంతో చుట్టు ప్రక్కల నివసించే వారు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.గ్రామ గ్రామాన బెల్టు దుకాణాలను విచ్చలవిడిగా ఏర్పాటు చేసి మందు బాబుల జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్నారు. గ్రామాల్లో ఉన్న చిన్నపాటి కిరాణ కొటులు కూడ మద్యం దుకాణాలుగా తయారయ్యాయి. కొందరు మద్యం అమ్మేందుకే కిరాణ దుకాణాలను ఏర్పాటు చేసుకున్నారు. గ్రామాలపై సంబంధిత అధికారులు దృష్టి సారించకపోవడంతో మూడు పుల్స్,ఆరు క్వాటర్లులుగా బెల్టు దుకాణాలు యధేచ్ఛగా కొనసాగుతున్నాయి.గ్రామాల్లో బెల్టు దుకాణాలను తొలగిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వాలు మరచిపోయాయి. ఉన్నతాధికారులు చెప్పుకునేందుకు అప్పుడప్పుడు నామ మాత్రపు దాడులు చేస్తూ ఒకటి,రెండు కేసులు పెడుతూ చేతులు దులుపుకుంటున్నారు.బెల్టు దుకాణాల నిర్వహకులతో పాటు వారికి మద్యం అమ్మిన వెన్స్ షాపుల యాజమానులపై కూడ కేసులు నమోదు చేస్తే బెల్టు షాపులు తగ్గుతాయని పలువురు పేర్కొంటున్నారు. అడ్డగూడూరు, మోత్కూర్ మండల కేంద్రంతో పాటు రెండు మండలాలలోని మొత్తం 29 గ్రామాలకు మద్యం షాపుల నుండి భారీగా కొనుగోలు చేస్తున్నారు.కొనుగోలు చేసిన మద్యం కాటన్లను బహిరంగంగానే ఆటోలు,బెక్‌లపై తీసుకెళ్తుతున్నప్పటికి ఎక్సైజ్ అధికారులు పట్టించుకున్న దాఖాలాలు లేవు.కొన్ని గ్రామాల్లో ఇళ్ళల్లో కూడ బెకల్టు షాపులను నిర్వహిస్తున్నారు.గ్రామాల్లో ఉదయం 8 గంటలకే తెరుచుకునే దుకాణాలు అర్ధరాత్రి వరకు కొనసాగిస్తూ మద్యం విక్రయాలు జరుపుతున్నాయి.దీంతో పలు గ్రామాల్లో శాంతి భద్రతలకు కూడా భంగం కలుగుతుందని పలువురు పేర్కొంటున్నారు.బెల్టు దుకాణాల్లో అధిక ధరలకు మద్యం విక్రయిస్తూ మందుబాబుల జేబులకు భారీగా చిల్లు పెడుతున్నారు.ఒక్క క్వాటారుపై రూపాయలు 25 నుండి 30 వరకు అధికంగా వసూలు చేస్తున్నారు.అడ్డగూడూరు మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని మానాయికుంట,గట్టుసింగారం,లక్ష్మీదేవికాలవ,కోటమర్తి,ఆజీంపేట,మంగమ్మగూడెం,కంచనపల్లి,చిన పడిశాల, జానకిపురం,డి రేపాక, కొండంపేట, ,దర్మారం మోత్కూర్ మండల పరిధిలోని పాటిమట్ల, బుజులాపురం, అనాజీపురం, కొండగడప,పొడిచేడు తదితర గ్రామాల్లో బెల్టు షాపులను విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి.ఇటీవల గ్రామాలలో విచ్చల విడిగా బెల్టు దుకాణాలను అమ్ముతున్న వారిని వారిపై ఒకటి రెండు కేసులు పెటిక్ట వదిలేశారు.ఇంకోసారి బెల్టు షాపులను నడిపినట్లయితే రూ.లక్షారూపాయాల వరకు ఫెన్ కట్టాల్సిందేనని చెప్పిన అయినా ఎవరికి భయపడకుండా సంభంధిత శాఖల సహకారం మాకు ఉంది మమ్మల్ని ఏమి చేయాలేరని విచ్చల విడిగా యధేచ్ఛగా మద్యం అమ్ముతున్నారు.గ్రామాల్లోని బెల్టుషాపుల ద్వారా ప్రతి నె ఎక్సైజ్ అధికారులకు ముడుపులు అందుతున్నాయని అందుకే వారు చేసి చూడనట్లుగా,ఏమి పట్టనట్లుగా వ్యవరిస్తున్నారని ప్రధానంగా వినిపిస్తున్న ఆరోపణ. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు నిద్రను వీడి బెల్టుషాపుల పట్ల కఠిన వెఖిరిని ప్రదర్శించి గ్రామాల్లో మంచి వాతావరణం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు .అడ్డగూడూరు, మోత్కూర్ మండలాల ఎక్సైజ్‌శాఖ పరిధిలో ని 29 గ్రామాలు ఆశాఖ సిఐ చంద్రశేఖర్ ,యస్ఐ పదల్‌లుద్దిన్‌ల కనుసెగ్గల్లో బెల్టు దుకాణాలు విచ్చలవిడిగా కొనసాగున్నాయని ఉమ్మడి మండలాల ప్రజలు ఆరోపిస్తున్నారు.

గ్రామాల్లో పెరుగుతున్న తగాదాలు...

మారుమూల గ్రామాల్లో సైతం బెల్టు షాపులు జోరుగా పెరుగుతుండడంతో రోజు, రోజుకూ తగాదాలు కూడ పెరుగుతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు, యువకులు, మహిళాసంఘాలు ఆందోడళన వ్యక్తం చేస్తున్నాయి.మద్యం సేవించి ఏదో ఒక కారణం చేత చిన్న,చిన్న మాటలతో గోటితో పోయేది గొడ్డలి వరకు తగాదాలు జరుగుతుండడంతో పాటు భార్య,భర్తల గొడువలు కూడ ఎక్కువగానే జరుగుతున్నాయని పలు గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు.బెల్టు షాపులపై పలు మార్లు ఎక్సైజ్‌శాఖ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ప్రతి గ్రామంలో వీధికో బెల్టు దుకాణాలు ఉన్నాయని పలువురు పేర్కొంటున్నారు.బెల్టు షాపులను చూసి చూడనట్లు అధికారులు వదిలేయడానికి కారణం అధిక మొత్తంలో వెన్స్ వారు ఆయా శాఖ వారికి మాముల్లే(కాసులు) ఇవ్వడమే కారణమని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.అసలు మోత్కూర్, అడ్డగూడూరు మండలాలకు సంబంధించి ఎక్సైజ్ అధికారులు ఉన్నారా? ఉంటే గ్రామాలకు ఒక్కసారి కూడ వచ్చిన దాఖాలు లేవని వివిధ గ్రామస్థుల ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా ఆబ్కారీ శాఖ ఉన్నతాధికారులు స్పందించి గ్రామాల్లో ఉన్న బెల్టు షాపులను తొలగించి పెరుగుతున్న తగాదాలను అరిక్టండంతో పాటు బెల్టుషాపులకు పరోక్షంగా సహకరిస్తున్న అధికారులపై కూడ తగిన చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరంఉంది.

టివియువి రాష్ట్ర కో ఆర్డినేటర్ బాలెంల బాబుమహాజన్ మాట్లాడుతూ..

గ్రామాల్లో విచ్చల విడిగా బెల్టు షాపులను నిర్వహిస్తున్న వారిపై కేసులు నమోదు చేసి గ్రామాల్లో దొరికే మద్యాన్ని పూర్తిగా నిలిపివేయాలని అన్నారు. గ్రామాల్లోని కిరాణ షాపులకు ఎక్కువ ధరలకు మద్యాన్ని విక్రయిస్తున్న బెల్టుషాపుల యొక్క లెసైన్స్‌లను రద్దుచేసి వారిపై ఆయా సెక్షన్‌ల కింద కేసులు నమోదు చేయాలని అన్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నాతాధికారులు బెల్టు షాపుల నిర్మూలనకు ప్రత్యేక దృష్టిని పెట్టి గ్రామాల్లో ఎలాంటి అసాంఘీక కార్యకలాపాలకు తావు లేకుండ,యువత పెడదారి పట్టకుండా,ఎలాంటి గొడ వలు జరుగకుండా మహిళలు సంతోషం గా ఉండేలా తగు చర్యలు చేపట్టాలని బాబుమహాజన్ మనంతో అన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



అర్వపల్లిలోని కేజీబీవీలో కేక్‌కట్ చేస్తున్న ఎంపీపీ దావుల మనీషా



జాజిరెడ్డిగూడెంలో కేక్‌కట్ చేస్తున్న దృశ్యం

జాజిరెడ్డిగూడెం, జనవరి01మనంన్యూస్ : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా అర్వపల్లిలోని కేజీబీవీలో ఎంపీపీ దావుల మనీషావీరప్రసాద్ విద్యార్థులతో కలిసి కేక్‌కట్ చేసి స్వీట్లు పంచారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు సుఖాసంతోషాలతో ఉండాలని కోరారు. అనంతరం మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకుడు దావుల వీరప్రసాద్, ఎస్ఓ రెంటాల విజయశ్రీ, ఎకౌంటెంట్ టి. విజయలక్ష్మి, కనుకు సరిత తదితరులు పాల్గొన్నారు.

పార్టీ విస్తరణకు కృషి చేస్తాం



దోనూరి నర్సిరెడ్డి, దోంతగోని పెద్దులు

సంస్థాన్ నారాయణపురం,జనవరి 01 ,మనం న్యూస్ : సిపిఐ(యం) పార్టీ విస్తరణకు కృషి చేస్తామని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి, జిల్లా కమిటి సభ్యులు దోంతగొని పెద్దులు అన్నారు.ఇటీవల యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా మహాసభలల్లో జిల్లా కర్యాదర్శి వర్గ సభ్యులుగా, జిల్లా కమిటి సభ్యులుగా ఎనికెన్నైందున సోమవారం నాడు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు.పార్టీ తమపై మరింత బాద్యత పెట్టిందన్నారు.పార్టీ నమ్మకాని ఓమ్ముచేయకుండా అన్నివర్గ ప్రజలను పార్టీ కార్యక్రమాలవైపు ఆకర్షితులను చేస్తాంమన్నారు.పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేఖ విదానాలను ఎండగడుతు ప్రజా ఉద్యమాలను నిర్వహించడంలో ముందుటాంమన్నారు.

డిఎస్‌పి సభ విజయవంతం చేయాలి

సంస్థాన్ నారాయణపురం,జనవరి 01 ,మనం న్యూస్ : నేడు యాదాద్రి భూవనగిరిలో జరగనున్న దళిత శక్తి పోగ్రాం (డిఎస్‌పి) బెర్హంగా సభను విజయవంతం చేయాలని చౌటుప్పల్ డివిజన్ ఇంచార్జీ కొంగరి లింగస్వామి మహారాజ్ కోరారు.సోమవారం నాడు అయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు.మాదిక కులస్థులల్లో ఆత్మ విస్వాసన్ని నింపేందుకు భారత రాజ్యంగా మౌళిక సూత్రాలను ప్రతి వ్యక్తికి తెలియ జేయాలని నినాదంతో దళిత శక్తి పోగ్రం ఆద్వర్యంలో విశారదన్ మహారాజ్ చేపట్టిన పాద యాత్ర నేడు భువనగిరికి చేరుకుంటుదన్నారు. ఈ సంర్బంగా నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేసేందుకు మదిగలు ఆదికసంఖ్యలో పాల్గోనాలన్ని కోరారు. ఈయన వెంట ఆసంఘం నాయకులు ప్రసాద్, స్వామి, రాజు, సంజీవ, జగన్, మహేష్, శివరాజ్, సెద్దులు, శ్రీకాంత్, తదితరులు పాల్గోన్నారు.

కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

మద్దిరాల, జనవరి01మనం న్యూస్ : మద్దిరాల మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు నాగెల్లి అర్జున్‌కుమార్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి స్వీట్లు పంచి అన్నదానం నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు సుఖాసంతోషాలతో ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగెల్లి ప్రభాకర్, బర్పటి రవి, రమేష్, మండల కాంగ్రెస్ నాయకులు డేగావత్ రవి, వెంకట్, నాగరాజు, రమేష్ తదితరులు ఉన్నారు.



కేక్‌కట్ చేస్తున్న దృశ్యం

పశువుల గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



పశువులకు టీకాలు వేస్తున్న వైద్యసిబ్బంది

జాజిరెడ్డిగూడెం, జనవరి01మనంన్యూస్ : పశువుల గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి మండల పశువైద్యాధికారి బత్తుల రవి అన్నారు. సోమవారం జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని కాసర్లపహడ్ గ్రామంలో పశువులకూ గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలను వేయించాలని కోరారు. గ్రామంలో 475 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వీఎల్ఓ జి. మహేందర్, ఓఎస్ బి. శ్రీనివాస్, రైతులు బొల్లం వెంకన్న, లొడంగి బిక్షం, కె. లింగయ్య, కె. మహంకాళి, పి. వీరమల్లు, జానిమియ, భాషామియ, లింగరాజు, జానయ్య తదితరులు పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

సీఎం రిలీఫ్ పండ్ చెక్కు అందజేత

జాజిరెడ్డిగూడెం, జనవరి01మనంన్యూస్ : సీఎం రిలీప్ పండ్ పేదలకు వరంలాంటిందని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన బొడ్డు స్నేహకు వైద్య ఖర్చుల కోసం సీఎం రిలీప్‌పండ్ నుండి మంజూరైన రూ. 30వేల చెక్కును సోమవారం పంపిణీ చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సీఎం రిలీప్‌పండ్ చెక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, కొమ్మాల సర్పంచ్ కుంట్ల సురేందర్‌రెడ్డి, సర్పంచ్ జీడి వీరస్వామి, దేవాలయ ఛైర్మన్ బొడ్డు రామలింగయ్య, నాయకులు సోనబోయిన వెంకన్న, జీడి ఉపేందర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రైతులందరూ భూసార పరీక్షలు చేయించుకోవాలి



మూల అశోక్ రెడ్డి

తిరుమలగిరి, జనవరి 1, మనం న్యూస్ : రైతులందరూ భూసార పరీక్షలు చేయించుకోవాలని రైతుసమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ మూల అశోక్ రెడ్డి కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఎరువులను అధికమొత్తంలో వాడకుండా తక్కువ మోతాదులో వాడాలని సూచించారు. పిఏసియస్ ద్వారా జింక్ సబ్సిడీ లభిస్తుందని రైతులందరూ ఆధార్ కార్డు తీసుకొచ్చి పొందవచ్చని తెలిపారు. మట్టిని పరిశీలన చేయడం ద్వారా ఏ మోతాదులో వాడితే ఎక్కువ లాభదాయకంగా ఉంటుందో తెలియజేశారు.

టీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిక



పార్టీలో చేరుతున్న వారికి కండువాలు కప్పుతున్న చెవిటి వెంకన్న

మద్దిరాల, జనవరి01మనం న్యూస్ : మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు యాకూబ్ ఆధ్వర్యంలో 50మంది టీఆర్ఎస్ కార్యకర్తలు తిరుమలగిరి మాజీ మార్కెట్ చెర్మన్ చెవిటి వెంకన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ వచ్చే 2019 ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందన్నారు. ఈకార్యక్రమంలో పంపుల చంద్రయ్య, పాక రవిత తదితరులు పాల్గొన్నారు.

గ్రూపు-2 నియామాకాలు జరిగేనా



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పాల్వాయి రవి

నల్లగొండ టౌన్, జనవరి 1 మనం న్యూస్ : 2018 సంవత్సరంలో నైన ప్రభుత్వ గ్రూపు-2 నియమాకాలు చేపడుతుందో లేదోనని నిరుద్యోగ జేఏసీ చైర్మన్ పాల్వాయి రవి అన్నారు. సోమవారం పట్టణంలోని ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రూపు-2 నోటిఫికేషన్ విడుదల చేసి 2 సంవత్సరాలు అవుతున్నా ఇప్పటి వరకు పోస్టులను భర్తీ చేయలేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించిందన్నారు. గ్రూపు-2 ఇంటర్వ్యూలకు అర్హత సాధించిన అభ్యర్థులు ఇంటర్వ్యూ కోసం ప్రిపేరు కావాలా, ఆర్థిక ఇబ్బందులతో ప్రైవేటు ఉద్యోగం చేయాలా అర్థం కాని పరిస్థితి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ సభ్యులు శ్రీనివాస్‌యాదవ్, నర్సింగ్, శంకర్, నర్సింహ్మా, చంద్రయ్య పాల్గొన్నారు.

ప్రశాంతంగా నూతన సంవత్సర వేడుకలు

- జిల్లా ఎస్పీ ప్రకాశ్‌జాదవ్

భానుపురి, జనవరి 1, మనం ప్రతినిధి : జిల్లావ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు ప్రశాతంగా జరిగినట్లు జిల్లా ఎస్పీ ప్రకాశ్‌జాదవ్ తెలిపారు. 31వ తేది రాత్రి బందోబస్తును ఎస్పీ స్వయంగా పర్యవేక్షణ చేశారు. రాత్రి 11గంటల నుండి తెల్లవారుజాము 3గంటల వరకు సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ, హుజూర్‌నగర్ పట్టణాల్లో తిరుగుతూ బందోబస్తు పర్యవేక్షణ చేసినట్లు తెలిపారు. ఎన్‌హెచ్-65పై పెట్రోలింగ్ నిర్వహించడం వల్ల రహదారులపై రోడ్డు ప్రమాదాలు జరగకుండా పెట్రోలింగ్, పికెట్స్ ఏర్పాటుచేయడం వల్ల వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగలేదన్నారు. 31వ తేదీ బందోబస్తులో భాగంగా జిల్లా వ్యాప్తంగా 35చోట్ల డ్రంక్‌డ్రైవ్ తనిఖీలు, 58పికెట్స్, 64 పెట్రోలింగ్ టీమ్స్ ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఎన్‌హెచ్-65పై 6పెట్రోలింగ్ టీమ్స్, 5పికెట్స్ పెట్టామన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



ఎస్ఐ శ్రీనివాస్‌కు కేక్ తినిపిస్తున్న సిబ్బంది

నాగారం, జనవరి01మనం న్యూస్ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నాగారం పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ శ్రీనివాస్ కేక్‌కట్ చేసి స్వీట్లు పంచారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సతీష్, సైదులు, రషీద్, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

సీఎం కేసీఆర్‌ను కలిసిన ఎంపీ గుత్తా



సీఎం కేసీఆర్‌ను కలిసిన ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నల్లగొండ/మనం ప్రతినిధి : సీఎం కేసీఆర్‌ను నూతన సంవత్సరం సందర్భంగా ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి సోమవారం హైద్రాబాద్‌లోని ప్రగతి భవన్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో 2017 సంవత్సరంలో అనేక నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. 2018లో కూడ ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశ పెడుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సీఎం కేసీఆర్ అనేక రకాలుగా కృషి చేస్తున్నారన్నారు. 2018 సంవత్సరంలో అందరికి మంచి జరగాలని కోరుకుంటున్నామన్నారు. జిల్లాలోని అన్ని వర్గాల ప రజలకు సుఖ శాంతులతో జీవించాలన్నారు. 2018 సంవత్సరంలో జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలువాలని కోరారు. సీఎంను కలిసిన వారిలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బాస్కర్‌రావు, దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్, నార్‌మల్ డైరీ చైర్మన్ గుత్తా జితేందర్‌రెడ్డి, డైరీ కార్మికుల నాయకుడు ఉప్పల్ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

మత్స్యగిరి కొండకు పోటెత్తిన భక్తులు



మత్స్యగిరి కొండకు పోటెత్తిన భక్తుల దృశ్యం

వలిగొండ, జనవరి 1 మనం న్యూస్ : వలిగొండ మండలం వెంకటాపురం శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని వివిద ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్నారు. గుండంలో చేపలకు నామాలు కలిగి ఉండటంతో అతి పవిత్రమైన పుణ్యక్షేత్రంగా ఈ దేవస్థానాన్ని భావిస్తారు. దీంతో లక్ష్మీ నరసింహస్వామి మహిమ గల దేవుడని దూరప్రాంతాల నుండి వచ్చి భక్తులు స్నానాలను ఆచరించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సోమవారం మత్స్యగిరి కొండ భక్తులతో పోటెత్తిపోయింది. వలిగొండ మండలంతో పాటు చుట్టు పక్కల మండలాలు యాదాద్రి భువనగిరి జిల్లా, నల్లగొండ, హైద్రాబాద్ ఇంకా పలు జిల్లాల నుండి వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తుల తాకిడి మత్స్యగిరి దేవస్థానానికి భక్తుల సంఖ్య పెరగడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. మత్యగిరి గుట్ట ఘాట్‌రోడ్ పై వందలాది వాహనాలు భారులు తీరాయి. దీంతో కొండపైకి ఎక్కే భక్తులు ఇబ్బందులు పడ్డారు. దేవస్థాన చైర్మన్ తుమ్మల వెంకట్‌రెడ్డి, ఈఓ గుత్తా మనోహర్‌రెడ్డిలు అక్కడే ఉండి భక్తులకు కావాల్సిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయించి పర్యవేక్షించారు. మొత్తం మీద కొత్త సంవత్సరం సందర్భంగా మత్స్యగిరి కొండ భక్తులతో కిటకిటలాడింది.

నూతన సంవత్సరానికి పురస్కరించుకొని చర్చీలలో, దేవాలయాలు పూజలు



చర్చిలో కేక్ కట్ చేస్తున్న రెవరెండ్ పాస్టర్ కె మెషక్



పూజలు నిర్వహిస్తున్న విశ్వబ్రాహ్మణులు

కోదాడ, జనవరి 01 మనంన్యూస్ : నూతన సంవత్సర దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు చర్చిలు, దేవాలయాలలో సంఘస్తులు, భక్తులతో కిటకిటలాడాయి. ముఖ్యంగా మండల పరిధిలోని తమ్మరబండపాలెం గ్రామంలోని ఏసుక్రీస్తు ప్రార్థీనా మందిరంలో నూతన సంవత్సర వేడుకలను ఘనం గా నిర్వహించారు.చర్చి ఫాస్టర్ రెవరెండ్ ఫాస్టర్ కె మిషక్ కేక్ కట్ చేసి, కోదాడ పట్టణ ప్రజలకు ప్రముఖలకు,రాజకీయ నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ నూతన జీవితాన్ని ప్రారంభించాలని ప్రతి ఒక్కరూ భయభక్తులతో జీవించాలని చెడ్డ అలవాట్లను మాని మంచి అలవాట్లు అలవర్చుకోవాలని ఆయన తెలిపారు.అనంతరం పట్టణంలోని సూర్యాపేట రోడ్డులో ఉన్నంటువంటి శ్రీ ముద్విరాఠ్ పోతులూరి వీరభ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘ జిల్లా అధ్యక్షులు పర్వతం సైదాచారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రజలందరి జీవితాలలో నూతన వెలుగులు నింపాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చి పెద్దలు మాతంగి ప్రసాద్‌రావు,పొట్టెపంగు ఏలియా,మాతంగి రమేష్ పల్లెకంటి సుధాకర్,చెడపంగు జయరాజు,కుక్కల శ్యామ్ సుందర్,మనోహర్,సాయి,విద్యా సాగర్, అలాగే దేవాలయ భక్తులు తూములూరి లక్ష్మీనారాయణ, వెంకన్న, సత్యనారాయణ, శంకరాచారి, రమేష్, శ్రీనివాసచారి,రేపూరి సత్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ తెలుగు మహాసభల్లో పాల్గొన్న బుచ్చిరెడ్డి

నల్లగొండ టౌన్, జనవరి 1 మనం న్యూస్ : డిసెంబర్ 15వ తేది నుండి 19వ తేది వరకు హైద్రాబాద్‌లో నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభల్లో పట్టణానికి చెందిన కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి పాల్గొన్నారు. బృహత్ కవి సమ్మెళన సమావేశానికి సమావేశ కర్తగా ఆయన ప్రత్యేక ఆహ్వానం అందుకున్నారు. చండూరులోని జెడ్పీహెచ్ఎస్‌లో ఆంగ్ల ఉపాద్యాయునిగా బుచ్చిరెడ్డి పనిచేస్తున్నారు. ప్రపంచ తెలుగు మహాసభల్లో పాల్గొన్న బుచ్చిరెడ్డిని గ్రంథాలయ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్, ఎమ్మెల్యేలు రామలింగారెడ్డి, తీగల కృష్ణారెడ్డిలు సన్మానించారు.

రైల్వే ప్రయాణికుల సంఘం ఎన్నిక

నల్లగొండ టౌన్, జనవరి 1 మనం న్యూస్ : దక్షణమధ్య రైల్వే ప్రయాణికుల సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా కమిటిని సంఘం రాష్ట్ర అధ్యక్షులు సముద్రాల మల్లీకార్జున్ సోమవారం ప్రకటించారు. అధ్యక్షులుగా పల్లపు బిక్షపతి రావు, గౌరవ అధ్యక్షులుగా అల్లుగబెల్లి రాఘవరెడ్డి, సహ అధ్యక్షులుగా మట్టపల్లి, ఉపాధ్యక్షులు ఎస్.శ్యాం సుందర్, బొబ్బిలి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణమాచారి, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఓంకార చారి, కార్యదర్శులుగా మల్లయ్య, బుచ్చిరెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా రూపాని వెంకన్నలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బిక్షపతి రావు మాట్లాడుతూ ప్రయాణికుల సంక్షేమ సంఘం రైళ్లలో నీటి వసతి, సౌకర్యాలను కల్పిస్తుందన్నారు. భద్రతపై పర్యవేక్షణ ఉంటుందన్నారు. ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణం అందించడమే లక్ష్యమన్నారు.

శాంతినగర్‌లో స్వచ్ఛభారత్

నాగారం, జనవరి01మనం న్యూస్ : మండలంలోని పసూనూర్ గ్రామపంచాయతి ఆవాసం శాంతినగర్‌లో మదీనం ఆధ్వర్యంలో సోమవారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా యువకులు విధుల్లో కంపచెట్లు, చెత్తాచెదారం తొలగించి మురుగు కాలువలు శుభ్రం చేశారు. ఈకార్యక్రమంలో యూత్‌క్లబ్ సభ్యులు ఎస్‌కె. జాని, ఖాసీం, నాగుల్‌మీరా, ఆశా, రఫీ, సైయ్యాద్, సలీం, హల్యా, అక్బర్, జానిబాష, బడెసాబ్, బషీర్, అబ్దుల్ పాల్గొన్నారు.

ఉద్యోగంలో పదవీ విరమణ సహజం

సూర్యాపేట, మనం ప్రతినిధి : ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి వీరమణ సహజమని జిల్లా ఎస్పి ప్రకాశ్‌జాదవ్ అన్నారు. సోమవారం జిల్లాలో ముగ్గురు పోలీస్ అధికారులు పదవి వీరమణ పొందారు. జి. ప్రభాకర్ (సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ), గఫూర్ ఏఎస్ఐ (మోతె), జిలానీ ఏఎస్ఐ (తిరుమలగిరి)లను ఎస్పి ప్రకాశ్‌జాదవ్ ఘనంగా సత్కరించి వారు పోలీస్ వ్యవస్థకు అందించిన సేవలను కొనియాడారు. అనంతరం వారికి అందవలసిన ఆర్థిక సదుపాయాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధనపు ఎస్పి ఇస్మాయిల్, డిఎస్పిలు నాగేశ్వర్‌రావు, రమణారెడ్డి, ఎస్‌బిఐ రాఘవరావు, ఆర్ఐ శ్రీనివాసరావు, పోలీస్ సంఘం జిల్లా ప్రెసిడెంట్ రాంచందర్‌గౌడ్, అమర్‌సింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఏఎస్ఐలుగా పదోన్నతి

సూర్యాపేట, మనం ప్రతినిధి : ఏఎస్ఐలుగా పదోన్నతి పొందిన నూతన ఏఎస్ఐలు సోమవారం జిల్లా ఎస్పి ప్రకాశ్‌జాదవ్‌ను మర్యాపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ పదోన్నతి పొందిన వారిని అభినందించి పదవులతో పాటు బాధ్యతలు పెరుగాయని, దానికి అనుగుణంగా నిస్వార్థంతో విధులు నిర్వహించాలన్నారు. అప్పుడే సమాజంలోను, సహోద్యోగుల వద్ద గౌరవం పెరుగుతుందన్నారు. బాధ్యతగా, జవాబుదారిగా, పారదర్శకంగా పనిచేస్తూ ఉద్యోగధర్మం నిర్వర్తించాలని కోరారు. నల్లగొండ జిల్లా నుండి ఏఎస్ఐలుగా పదోన్నతిపై వస్తున్న వారు బావుసింగ్, మల్సూర్, నర్సింహ్మారావు, వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో జిల్లా అధనపు ఎస్పి ఇస్మాయిల్, డిఎస్పిలు నాగేశ్వర్‌రావు, రమణారెడ్డి, ఎస్‌బిఐ రాఘవరావు, ఆర్ఐ శ్రీనివాసరావు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు రాంచందర్‌గౌడ్, అమర్‌సింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మండల కేంద్రంలో న్యూయర్ వేడుకలు

నడిగూడెం,జనవరి 01కెడిడి మనంన్యూస్ : మండల కేంద్రంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు ప్రజలు నిర్వహించారు. ఆదివారం సాయంత్రం నుంచి చర్చీలు,గుడులలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్ని నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులతో ఘనంగా నిర్వహించుకున్నారు.2018 సంవత్సరం తమ కుటుంబాలలో సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.మండల ప్రజలకు మండల ముఖ్య నాయకులు చిల్లంచెల్లర సత్యనారాయణ, వెంకటనర్సయ్య, దున్నా శ్రీను, వీరాంజనేయులు, మోత్కూరి వెంకటరెడ్డి నాగన్న, సురేష్ ,సుధీర్ ,నాగయ్య, విజయ్ మండల పరిధిలో శుభాకాంక్షలు తెలిపారు.

న్యూస్ స్కూల్‌లో ఘనంగా
నూతన సంవత్సర వేడుకలు



సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు

నల్లగొండ టౌన్, జనవరి 1 మనం న్యూస్ : పట్టణంలోని న్యూస్ స్కూల్‌లో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల కరస్పాండెంట్ గంట్ల అనంతరెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో విద్యార్థులు అనుకున్న లక్ష్యాల సాధన కోసం సరికొత్త ఆలోచనలతో ముందుకు పోవాలన్నారు. విద్యార్థులు ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేయాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీయాలన్నారు. అనంతరం కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రిన్సిపాల్ గంట్ల పద్మ, ఆల్లుబెల్లి తిరుమలరెడ్డి, ఆల్లుబెల్లి స్పందన, పర్వత్‌రెడ్డి, ఫాతిమా, విజయలక్ష్మీ, నిరూప, రవితేజ, రవి పాల్గొన్నారు.

కుట్టు మిషన్ శిక్షణా కేంద్రం ప్రారంభం

● మహిళలకు ఉపాధి కల్పించిన ప్రభుత్వం

నవాబ్‌పేట జనవరి 1,మనం న్యూస్: తెలంగాణ ప్రభుత్వంలో అభివృద్ధికి ప్రతిష్ఠాత్మకంగా కృషి చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళలు కూడా అభివృద్ధి చెందాలనే భావనతో గ్రామస్థాయిలో కుట్టు మిషన్ కేంద్రాలతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేలా శిక్షణ కేంద్రాలు ప్రారంభిస్తున్నారు. మండల కేంద్రంలోని స్థానిక మహిళలకు ఉపాధి కల్పించేలా నెహ్రూ యువజన పథకం కింద కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని ఎంపీపీ శ్రీనయ్య, మాజీ ఎంపీపీ మాడెమోని నర్సింహులు, టీఆర్ఎస్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందిస్తుందని



కుట్టు మిషన్ కేంద్రాన్నిప్రారంభిస్తున్న టీఆర్ఎస్ నాయకులు

వాటిని ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, ప్రతాప్, నాగిరెడ్డి, యాదయ్య, శేఖర్‌రెడ్డి, గోపాల్, సర్పంచ్ వీరప్ప, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుంతలతో అవస్థలు పడుతున్న గ్రామస్థులు



గుంతలను తవ్వి మధ్యలో వదిలేసిన దృశ్యం

శ్రీరంగాపురం,జనవరి1,మనంన్యూస్: శ్రీరంగాపురం మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పనుల్లో భాగంగా ఆయా గ్రామాల్లో మంచినీటి సౌకర్యం కల్పించాలనే సదుద్దేశంతో చేపట్టిన ఈ యొక్క పనులు గ్రామాలలో సీసీరోడ్లు, ఇతరాత్ర రోడ్లు గుంతలమయం చేసి పనులను ప్రారంభించకపోవడంతో తవ్విన గుంతలతో గ్రామాలలో వృద్ధులు, పిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురవుతూ ప్రతినిత్యం ఇలాగే జరుగుతుందని గ్రామస్థులు అంటున్నారు. తవ్విన గుంతలను పైపులైన్ ఏర్పాటు చేసి గుంతలను వెంటనే పూడ్చాలని లేకపోతే ప్రమాదాలు అధిక సంఖ్యలో జరుగుతాయని గ్రామస్తులు అంటున్నారు.

అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన నవాబ్‌పేట

– భక్తిశ్రద్ధలతో మహాపడిపూజ



నవాబ్‌పేట జనవరి 1మనం న్యూస్: మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి మహాపడిపూజకు అయ్యప్ప నామస్మరణం మార్మోగింది. భక్తిశ్రద్ధలతో నవాబ్‌పేట మండల కేంద్రంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మహాపడిపూజ నిర్వహించారు . అయ్యప్ప భక్తిభావాలను తిలకించడానికి మండలంలో నుండి వివిధ గ్రామాల ప్రజలు భక్తులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు. టీఆర్ఎస్, కాంగ్రెస్ , వివిధ పార్టీల నాయకులతోపాటు భక్తులు అధికంగా రావడంతో నవాబ్‌పేట మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. ఇది ఇలా ఉండగా నవాబ్‌పేట మండల కేంద్రంలోని ఉదయం 10గంటల నుండి 12గంటల వరకు అయ్యప్ప పల్లకి సేవను ఊరేగింపుగా చేశారు. అనంతరం మహాపడి పూజలో అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు. అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి దాతలు సహకారంతో భిక్ష ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనయ్య, జెడ్పీటిసి ఇందిరా శ్రీనివాస్, మాజీ ఎంపీపీ మాడెమోని నర్సింహులు, మార్కెట్ చైర్మన్ రవీందర్‌రెడ్డి ఆంజనేయులు, గోపాల్, భాస్కర్, కర్ణకోట భాస్కర్, రాజేష్, నర్సింహులు, మల్లేష్‌యాదవ్, వెంకటేష్, గురుస్వాములు, జంగయ్య, వెంకటేష్‌స్వామి, నర్సింహులు, తదితర భక్తులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

మునగాల,జనవరి 01 మనంన్యూస్ : మునగాల మండల వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు.అర్ధరాత్రి 12 గంటల తర్వాత మండలంలో అన్ని దేవాలయాలు,చర్చిలలో పూజలు,ప్రార్థనలు నిర్వహించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా టిఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో ,కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్‌లను కట్ చేసి,మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో యంపిపి నల్లపాటి ప్రమీల, శ్రీనివాస్, జెడ్పీటీసీ కోల ఉపేందర్‌రావు, వైస్ యంపిపి కాలె జయమ్మ,సామేల్ టిఆర్ఎస్ జిల్లా నాయకులు కందిబండ సత్యనారాయణ, కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు నల్లపాటి శ్రీనివాస్ ,మునగాల సర్పంచ్ బీమపంగు అక్కమ్మ, శంకర్, యంపిటిసి జైపాల్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు దేవరంరామిరెడ్డి,నల్లపాటి నాగరాజు ఉపసర్పంచ్ ముత్త శ్రీను, లజ్జపల్లి నాగబాబు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, యంపిటిసిలు, అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.

4వ తేది నుండి 36 గంటల పాటు నిరాహార దీక్ష

నల్లగొండ టౌన్, జనవరి 1 మనం న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 270 సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 4వ తేది ఉదయం నుండి 5వ తేది సాయంత్రం వరకు 36 గంటల పాటు తిప్పర్తి ఎస్సీ బాలుర గురుకుల పాఠశాల ఎదుట నిరాహార దీక్ష చేస్తున్నట్లు ఆ పాఠశాల పేరెంట్స్ కమిటి అధ్యక్షులు గోలి ప్రభాకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అన్ని రకాల మౌళిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. తాను చేస్తున్న దీక్షకు రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలుపాలని కోరారు.

ఉపాధ్యాయుల నియామకాల క్యాలెండర్ ప్రకటించాలి

నల్లగొండ టౌన్, జనవరి 1 మనం న్యూస్ : ఉపాధ్యాయుల ప్రమోషన్, బదిలీ నియామకాల క్యాలెండర్‌ను వెంటనే ప్రకటించాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం పట్టణంలోని ఆ సంఘం కార్యాలయంలో 2018 సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో ప్రతి సంవత్సరం 10 శాతం ఫీజును పెంచుతూ పోతున్నాయన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రైవేటు పాఠశాలలు పెంచుకోవచ్చని తిరుమలరావు కమిటి చేసిన సిఫార్సులు సరికావన్నారు. అధిక ఫీజులు పెంచడం వల్ల తల్లిదండ్రులపై అధిక భారం పడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మొదటి ఫియార్సిని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిరివేరు సత్యనారాయణ, నాయకులు బుచ్చిరెడ్డి, తోట నర్సింహ్మాచారి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక

స్వచ్ఛందంగా స్వచ్ఛభారత్

వంగూరు, (మనంన్యూస్)జనవరి 01 : భవన నిర్మాణ కార్మిక సంఘం ఎన్నిక మండల పరిధిలోని సర్వారెడ్డిపల్లి భవన నిర్మాణం సంఘంను సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులు స్వలబ్, కార్యదర్శి శంకర్; కమిటీ సభ్యులు కృష్ణ, జగన్, రమేష్, అశోక్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ :

భవన నిర్మాణ కార్మిక సంఘం సర్వారెడ్డి పల్లి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో శంకర్,శ్రీనివాస్, సి.అశోక, ఎ.రాములు, పి. రామచంద్రం, బి.రమణ, రూప్లా, పి. ఈదమయ్య , కమిటీ సబ్యులు పాల్గొన్నారు.

దినఫలం (జనవరి 2)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. దేవాలయాల సందర్శనకు అవకాశం ఉంది. కొత్త సంవత్సరం బాగానే మొదలవుతుంది. ఆదాయం ఆశాజనకంగా ఉంటుంది. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. వినోద కాలక్షేపం చేస్తారు.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఉద్యోగంలో కొత్త బాధ్యతలు మీద పడతాయి.శని, గురు గ్రహాలు ప్రతికూలంగా ఉండడం వల్ల ప్రతి పనీ ఆలస్యంగా పూర్తవుతుంటుంది.వృత్తి ఉద్యోగాల్లో పరిస్థితులు అనుకూలంగానే ఉంటాయికానీ,ఇంటిపరిస్థితులేప్రతికూలంగా ఉంటాయి.

మిథునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1.2. 3)

కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమలు ఫలిస్తాయి. పెళ్లి కుదిరే అవకాశం ఉంది. సమీప బంధువులొకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. పనులలో ఆటంకాలు ఎదురవుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. స్థాన చలనానికి అవకాశం ఉంది. ఆదాయం బాగానే ఉంటుంది. స్నేహితుల మీద డబ్బులు ఖర్చులు చేస్తారు. బంధువులు ముఖం చాటేస్తారు. మీ ఆరోగ్యం నిలకడగానే ఉంటుంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

కొత్త సంవత్సరం కొన్ని ప్రతికూలతలతో ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. ఇంటా బయటా ఒత్తిడి పెరుగుతుంది. తోబుట్టువులతో విభేదాలు తలెత్తవచ్చు. విందులు వినోదాల్లో పాల్గొంటారు.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

కొత్త సంవత్సర ప్రారంభం బాగానే ఉంటుంది. ఆదాయం పెరుగుతుంది. అయితే ఖర్చులు పెరుగుతాయి. కోర్టు కేసులు పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ఇంట్లో ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

కొత్త సంవత్సరం ఫలితాలు మిశ్రమంగా ఉన్నాయి. ఇంట్లో పిల్లలతో కాలక్షేపం చేస్తారు. ఇల్లు కొనాలనే ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగంలో బదిలీ సూచనలున్నాయి. బాధ్యతలు పెరుగుతాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

కొత్త సంవత్సరంలో బంధుమిత్రులతో శుభ కార్యాల్లో పాల్గొంటారు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ఆదాయానికి మించి ఖర్చు పెరుగుతుంది. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కుతారు. మానసిక ప్రశాంతత తగ్గుతుంది.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. బంధు మిత్రుల రాకపోకలు ఎక్కువవుతాయి. ఇల్లు మారే సూచనలున్నాయి. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది.

మకరం (ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ఠ 1,2)

కొత్త ఏడాది బాగానే ప్రారంభం అవుతుంది. నచ్చిన ఉద్యోగానికి మారతారు. ఖర్చులు ఆదాయంతో పోటీపడతాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టే అవకాశం ఉంది. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి.

కుంభం (ధనిష్ఠ 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3)

కొత్త సంవత్సరం బాగానే అనుకూలంగానే ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి ఢోకా ఉండదు. ప్రమోషన్ రావొచ్చు. పెళ్లి బాజాలు మోగుతాయి.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. వ్యాపారం లేదా స్వయం ఉపాధిలో ఉన్నవారికి ఇది అనుకూల సమయం. ఉద్యోగులకు ఆదాయ వ్యయాలు సమానంగా ఉంటాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.

సావిత్రిబాయ్ పూలే రాష్ట్ర అవార్డుకు ఓరుగంటి రమ ఎంపిక

కోదాడ, జనవరి 01 మనంన్యూస్ : ప్రజాసంక్షేమ సంఘం -ఖమ్మం స్వచ్ఛంద సేవాసంస్థ సావిత్రిబాయ్‌పూలే 187వ జయంతి సందర్భంగా రాష్ట్ర స్థాయిలో అవార్డులను ఎంపిక చేసింది.ఈ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఏపూరి వెంకటేశ్వర్లు అవార్డులను ప్రకటించారు. ఈ అవార్డులను జనవరి 3వ తారీఖున హన్మకొండ కేంద్రంలోని అంబేద్కర్ భవన్ ఆడిటోరియం నందు బహుమతి ప్రదానం చేస్తారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖామాత్యులు కడియం శ్రీహరి, బిసి సంక్షేమ సంఘ రాష్ట్ర నాయకులు ఆర్ క్రిష్ణయ్య హాజరుకానున్నారని ఆయన తెలిపారు.కోదాడకు చెందిన వాసవి కపుల్స్‌క్లబ్ అధ్యక్షులు ఓరుగంటి రమ, వెంకటేశ్వర్లను ప్రభుత్వ పాఠశాలల భౌతిక వసతుల ఏర్పాటు, మహిళలకు స్వయం సమృద్ధి, మానసిక వికలాంగులకు దుస్తులు, పుస్తకాలు పంపిణీ చలివేంద్రాల ఏర్పాటు సుమారు 3 లక్షల రూపాయిల ఖర్చుతో సామాజిక సేవ చేసినందుకు సావిత్రిబాయ్ రాష్ట్ర అవార్డు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే చారుగుండ్ల రాజశేఖర్, ఉపాధ్యాయులు, మానసిక విశ్లేషకులు, విజయీభవ ట్రస్టు ద్వారా వ్యక్తిత్వ వికాసం, గ్రామీణ పాఠశాలల భౌతిక వసతుల ఏర్పాటు ప్రతిభావంతులు అయిన విద్యార్థులు టెన్త్,ఇంటర్ విజయీభవ ప్రతిభా అవార్డులు విద్యారంగం స్వచ్ఛంద కృషికి కాను పూలే రాష్ట్ర అవార్డుకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు.అలాగే గాంధీనగర్‌కు చెందిన తమలపాకుల సైదులుకు కళాకారుల కేటగిరిలో సూక్ష్మకళాకారుడు క్రింద పూలే రాష్ట్ర అవార్డుకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు.


ఓరుగంటి రమ, చారుగుండ్ల రాజశేఖర్, తమల పాకుల సైదులు ఫైల్ ఫోటోస్

బీదలకు వస్త్రదాన కార్యక్రమం

కోదాడ,జనవరి 01 మనంన్యూస్ : స్థానిక గుడిబండ రోడ్డులో గల బేతేల్ గాస్పెల్ టెంపుల్ నందు సోమవారం నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని వితంతువులకు, వృద్ధులకు, బీద స్త్రీలకు వస్త్ర దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా డాక్టర బివిఎస్ ప్రసాద్, ఇఎన్‌టి స్పెషలిస్టు డాక్టర్ కె జనార్ధన్, ఆర్థో పెడిక్ పాల్గొన్ని వస్త్ర దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం చర్చి ఫాస్టర్ రెవరెండ్ డాక్టర్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ పాత సంవత్సరాన్ని వదిలిపెట్టి, కొత్త సంవత్సరంలోనికి అడుగు పెట్టినందుకు అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.


వస్త్రాలు పంపిణీ చేస్తున్న స్థానిక డాక్టర్లు

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

కోదాడ,జనవరి 01 మనంన్యూస్ : స్థానిక ఎలోహిమ్ చర్చిలో నూతన సంవత్సర వేడుకలను సంఘస్తులు,యవన్నస్థులు,పిల్లలు ఆధ్వర్యంలో ఘనంగా రాత్రి 12 గంటకు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూర్యాపేటజిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్‌గౌడ్ పాల్గొన్ని కేక్ కటింగ్ చేసి,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చర్చి ఫాస్టర్ చింతా భాస్కర్,కర్ల ప్రభుదాస్‌లు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ నూతన వరవడిని అలవర్చుకోవాలని చెడ్డ అలవాట్లను పాత సంవత్సరంలో వదిలేసి,కొత్త సంవత్సరంలో కొత్త జీవితాన్ని ప్రారంభించాలని ముఖ్యఅతిథిగా విచ్చేసిన అంజన్‌గౌడ్‌కి ప్రత్యేక దన్యవాదాలు తెలియజేసి,కోదాడ పట్టణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎలోహిమ్ యూత్ సభ్యులు లెనెన్, సంజయ్య, డేవిడ్, మార్క్, కృపన్న, రవి, సామేల్ లూకా కొండలు, సత్యరాజ్, సంఘ పెద్దలు, విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న కారింగుల అంజన్‌గౌడ్, ఫాస్టర్ చింతా భాస్కర్

నూతన సంవత్సర సంబురాలు


కేక్ కట్ చేస్తున్న టిఆర్ఎస్ శ్రేణులు

మునగాల, జనవరి 01 మనం న్యూస్ : నూతన సంవత్సరానికి పురస్కరించుకొని మునగాల మండల కేంద్రంలోని టిఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి,మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలో దేశంలోని ఎక్కడలేని విధంగా సంక్షేమ పథకాలను అమలు పరుస్తున్నారని దానిలో భాగంగా రైతులకు 24 గంటల కరెంటు ఇచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని ఇది జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు అవాక్కులు చవాక్కులు తెలుతున్నారు. అని వారు అన్నారు. ఈ సందర్భంగా 2018 నూతన సంవత్సరంలో మునగాల మండలంలో రైతులు, కార్మికులు, ఉద్యోగస్తులు, మహిళలు, విద్యార్థులు అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వీరంరెడి లింగారెడ్డి,జిల్లా నాయకులు కందిబండ సత్యనారాయణ, ఆర్ఎస్ఎస్ మండల కన్వీనర్ సుంకర అజయ్‌కుమార్,మండల కార్యదర్శి బత్తుల శ్రీను, లక్యానాయక్, ఏనుగుల నాగేశ్వరరావు దేవరం రామిరెడ్డి, గండు అజయ్య ,చెవుల లక్ష్మయ్య, ఎలక కవిత,నల్లపాటి నాగరాజు,మామిడి శ్రీను, యల్ నాగబాబు, యం సుందర్‌రావు, అంజిరెడ్డి, వెంకటరెడ్డి, ఎస్‌కె సైదా ,డాన్ శ్రీను, యల్ శ్రీను, అనంతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మారోజు వీరన్న జయంతి సభను విజయవంతం చేయాలి

తుంగతుర్తి, జనవరి 01 మనం న్యూస్ : కుల, వర్గపోరాటాల సిద్ధాంత కర్త కామ్రెడ్ మారోజు వీరన్న 56వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టుపార్టీ రాష్ట్ర అధికారి ప్రతినిధి దెడ్డ వెంకన్న కోరారు. సోమవారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో మారోజు వీరన్న జయంతి కరపత్రాలనుఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 17న తిరుమలగిరిలో జరిగే జయంతి సభను విజయవంతం చేయాలని కోరారు. మారోజు వీరన్న ఆశయ సాదనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీయూఎస్ఐ జిల్లా కార్యదర్శి కె. సోమేష్, నాయకులు మట్టపల్లి లింగయ్య, కొండ శ్రీను, అశోక్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు


నూతన సంవత్సర సందర్భంగా ముగ్గులు వేస్తున్న దృశ్యం

తుంగతుర్తి, జనవరి 01 మనం న్యూస్ : తుంగతుర్తి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా యువతి, యువకులు కేక్‌కట్ చేసుకొని నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. మహిళలు ఉదయం వేళల్లోనే ఇంటి ముందు ముగ్గులు వేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ఎరువులకూ ఆధార్ అనుసంధానం చేయాలి

- రైతులకు ఎరువులు అందితేనే రాయితీ
- అక్రమాలకు చెక్
- జిల్లాలో 166దుకాణాలకు ఈపాస్ మిషన్లు
- అగ్రికల్చర్ జేడీఏ సుచరిత



మహబూబ్‌నగర్ మనం ప్రతినిధి, జనవరి 1,మనం న్యూస్: ఎరువుల పంపిణీలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆధార్‌ను లింక్ చేసిందని రైతులందరు ఆధార్ అనుసందానం చేసుకొని ఎరువులను సబ్సిడీల్లో తీసుకోవాలని మహబూబ్‌నగర్ జేడీఏ సుచరిత తెలిపారు. రైతులు విచ్చలవిడిగా పర్టిలైజర్స్ వాడుతుండడంతో పర్యావరణానికి హాని కలిగిస్తుందన్నారు. నెల 1 నుండి జిల్లాలో ఆన్‌లైన్ విధానం కొనసాగిందని , జిల్లాలో రైతులు ఎరువులకు కొనాలంటే తప్పని సరిగ్గా ఆధార్‌కార్డు నెంబర్లను ఎంట తీసుకెళ్లాలన్నారు. జిల్లాలో 166ఎరువుల విక్రయ దుఖానాలు ఉండగా వాటికి వ్యవసాయ శాఖ ఈ పాస్ మిషన్లను ఇప్పటికే అందజేసినట్లు తెలిపారు. డీలర్లకు ఈ మిషన్లపై ప్రత్యేక శిక్షణను ఇచ్చామని, ఆన్‌లైన్ విధానంపై వ్యవసాయ శాఖ రైతులకు సదస్సులు ఏర్పాటు చేసి వారి సందేహాలను నివృత్తి చేస్తున్నామని అన్నారు. దీని వల్ల ఏ రైతులకు ఎలాంటి ఎరువులు వినియోగిస్తున్నామనే విషయాన్ని తెలుసుకోవడానికి సులభంగా ఉంటుందన్నారు. అన్నదాతలు భూసార పరీక్షలు చేయించుకొని అవసరం మేరకు పర్టిలైజర్‌ను ఉపయోగించుకోవాలని అన్నారు. వ్యవసాయ శాఖలో ఇప్పటిఏ యంత్రీకరణ సేద్యంలో పెను మార్పులు చోటు చేసుకున్నాయని పర్యావరణానికి పెను పెప్పు తెచ్చే రసాయనిక ఎరువుల వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని ఆమె తెలిపారు.

శ్రీశైలం ముంపు నిర్వాసితుల సభ గోడ పత్రిక విడుదల



గోడ పత్రికను విడుదల చేస్తున్న నిర్వాసితులు

చిన్నంబావి,జనవరి1,మనంన్యూస్:మండల కేంద్రంలోని శ్రీశైలం ప్రాజెక్టు ఏర్పాటు చేసినప్పుడు కృష్ణానదిలో నీటి ముంపుకు గురై సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు న్యాయమైన డిమాండు పరిష్కరణకు జెఎసి ఛైర్మన్ కోదండరామ్, జస్టీస్ చంద్రకుమార్, తెలంగాణ నవనిర్మాణ రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ, గౌరవ అధ్యక్షులు మురళీధర్‌గుప్తా ఆధ్వర్యంలో ఈనెల 4న కొల్లాపురంలోని మహబూబ్ ఫంక్షన్‌హాల్‌లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు కేసిరెడ్డి దామోదర్‌రెడ్డి, కాలూరు నారాయణరెడ్డి తెలిపారు. సభకు సంబంధించిన గోడపత్రిక పలువురు నిర్వాసితులు కలిసి నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు చిన్నఖాజ, మండల నిర్వాసిత సభ్యులు ఆశన్నయాదవ్, మునిస్వామి, సురేష్, స్వామి, వెంకటస్వామి, బీసన్న, నరహరి, సుధాకర్, రాజేశ్వర్‌సింగ్, లక్ష్మీనారాయణ, టీడీపీ అధ్యక్షులు సుదాకర్‌నాయుడు, రమేష్‌సింగ్ పాల్గొన్నారు. సుధాకర్‌నాయుడు మాట్లాడుతూ నిర్వాసితుల న్యాయమైన డిమాండ్‌కు ఆనాడు, ఈనాడు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

రైతులకు 24గంటల కరెంట్‌తో సీఎంకు, ఎమ్మెల్యేకు అభినందనలు

అడ్డాకల్ జనవరి 1,మనం న్యూస్:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 24గంటల కరెంట్ నూతన సంవత్సరంలో ఇచ్చిన సందర్భంగా నాణ్యమైన కరెంట్ సరఫరా చేయడంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి మండల టీఆర్‌ఎస్ నాయకులు, రైతులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. 24గంటల కరెంట్ నేటితో 2018 కొత్త సంవత్సరం రైతులకు కానుక ఇచ్చారని కొనియాడారు. గత ప్రభుత్వాలు రైతులకు కరెంట్ సరఫరా చేయలేకపోవడంతో రైతు ఆత్మహత్యలు పెరిగాయన్నారు. రైతులకు 24గంటల విద్యుత్ అందించడం రాష్ట్రం దేశంలోనే మొట్టమొదటిదని వారు పేర్కొన్నారు. రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తి తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ అని ఆయనకు అన్ని తెలుసని రైతుల కష్టాలను తీర్చేందుకు ముందడుగు వేసినందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నామన్నారు. అలాగే ముమ్ముందు రైతులకు అండగా ఉండాలని అన్ని విధాలుగా రైతులను ఆదు కోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, చల్మారెడ్డి, రమేష్‌యాదవ్, రాములు, శ్రీనివాసాచారి, కృష్ణారెడ్డి,శ్రీశైలం,శివ, రైతులు తదితరులుపాల్గొన్నారు.



బోర్‌మోటార్ దగ్గర టీఆర్‌ఎస్ నాయకులు

రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

గ్రామాల్లో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకాలు

మదనాపురం,జనవరి1,మనంన్యూస్:రైతును రాజును చేయడమే టీఆర్‌ఎస్ ప్రభుత్వ లక్ష్యమని మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు హనుమాన్‌రావు అన్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి 24గంటల నిరంతర ఉచిత విద్యుత్ ఇస్తున్న సందర్భంగా ఎమ్మెల్యే అల వెంకటేశ్వర్‌రెడ్డి సూచన మేరకు మండలంలోని అన్ని గ్రామాలతో పాటు మండల కేంద్రంలో టీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఆయన ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వ్యవసాయాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే రైతులకు వ్యవసాయం కోసం 24గంటల నాణ్యమైన విద్యుత్ అందజేస్తున్నారని అన్నారు. ఇదంతా ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితోనే సాధ్యమవుతుందన్నారు. అనంతరం బానాసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు రవీందర్‌రెడ్డి, సర్పంచు ఆవుల భాగ్యమ్మ, ఎంపీటీసీ వెంకట్‌నారాయణ, లక్ష్మీకాంతరెడ్డి, సత్యంయాదవ్, శంకర్‌యాదవ్, చాంద్‌పాష, సాయులు, పాపయ్య, శ్రీనివాసులు, మనోహార్, తిరుపతయ్య, రాములుగౌడ్, మాసన్న, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న టీఆర్‌ఎస్ నాయకులు

మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

అలంపూర్, జనవరి 1, మనం. న్యూస్ : పట్టణంలోని శ్రీ జోగుళాంబాదేవి, బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయాలను మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రామిరెడ్డి సోమవారం దర్శించుకున్నారు. ఆలయ సిబ్బంది, అర్చకులు ఆయనకు స్వాగతం పలికారు. అమ్మవారి, స్వామి వారి ఆలయాల్లో అర్చన, అభిషేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా నూతన సంవత్సరంను పురస్కరించుకొని మొదటి రోజు ప్రాతఃకాలంలో అలంపూర్ చేరుకొని ఆలయాలు దర్శించుకున్నారు. ఆయన వెంట ఆలయ కమిటీ మాజీ డైరెక్టర్ నీలప్ప, కో-ఆపరేటివ్ డైరెక్టర్ ఇంతియాజ్, కాంగ్రెస్ నాయకులు పరమేశ్వర్‌రెడ్డి, ఉట్కూర్ శ్రీనివాస్‌రెడ్డి, విజయ్, గోపాల్ తదితరులు ఉన్నారు.

భైరాపురంలో నేడు పల్లె వికాసం

ఉండవెల్లి జనవరి 01, మనం. న్యూస్ : ఉండవెల్లి మండల పరిధిలోని భైరాపురం గ్రామంలో పల్లె వికాసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ మల్లికార్జున్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని ఆయా శాఖల అధికారులు, స్థానిక సర్పంచు, ఎంపిటిసి, నాయకులు పల్లె వికాసంలోపాల్గొని గ్రామంలో నెల కొన్న సమస్యలను ప్రజల ద్వారా తెలుసుకొని వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన కోరారు. అధికారులు తప్పని సరిగా పల్లె వికాసంలో పాల్గొనాలని కోరారు.


నూతన సంవత్సర శుభాకాంక్షలు

బల్మూర్, జనవరి 01,మనంన్యూస్ : బల్మూర్ మం డల పరిధిలో నూతన సంవత్సరం సందర్భంగా ఎంపిపి కరుణాకర్‌రావు, ఎండిఓ రాజేంద్రసింగ్, ఎంఆర్‌ఓ అంజిరెడ్డిలకుమండల ప్రజలకు, మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు, అధికారులకు ప్రజాప్రతినిదులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రజలు నూతన సంవత్సరంలో ఆయురారోగ్యాలతో ఉండాలని, మండలం అభివృద్ధిలో ప్రతి ఒక్కరు విధిగా పాలుపంచుకోవాలని ఆకాంక్షించారు.

నామినేషన్లకు నేడు ఆఖరు తేది

మక్తల్ రూరల్ జనవరి 1 మనం న్యూస్: మక్తల్ మండలంలోని లింగంపల్లి యంపిటిసి మరణించడంతో ఖాళీగా ఉన్న స్థానానికి ఈ నెల 11న ఉప ఎన్నిక జరగనుండడంతో నేడు నామినేషన్లకు ఆఖరి తేది అని ఈ రోజు సాయంత్రం 5గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని రిటర్నింగ్ అధికారి శంకరాచారి తెలిపారు. 3 స్రూట్నీ పరిశీలన, 4న అభ్యంతరాలుంటే ఫిర్యాదులు చేయాలని, 6న మద్యాహ్నం 3గంటల వరకు ఉపసంహరణ గడువు ఉంటుందని, అదే రోజు సాయంత్రం పోటీలో ఉన్నఅబ్యర్థుల గుర్తులను ప్రకటించడం జరుగుతుందన్నారు. జనవరి 11న పోలింగ్, 13న ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు.

అనాధ ఆశ్రమంలో పండ్ల పంపిణీ



అడ్డాకల్ జనవరి 1, మనం న్యూస్: మండల పరిదిలోని శ్రీసాయి మణికంఠ అనాధాశ్రమంలో సోమవారం అనాధ మహిళలకు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం కొత్త సంవత్సరం కావడంతో కేక్ కట్ చేయించి వృద్దులకు తినిపించారు. వృద్దులను అన్ని విధాలుగా దగ్గర ఉండి సేవా కార్యక్రమంలో సహకారం చేయాలని కోరారు. తల్లిదండ్రులను అన్ని విధాలుగా ఆదుకొని దగ్గర ఉండి చూసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ అమర్‌నాథ్, కానిస్టేబుల్ సత్యపాల్, ఆంజనేయులు, వయోవృద్దులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు చేసిన టీపీసీఎస్

అడ్డాకల్ జనవరి 1,మనం న్యూస్ : మండల పరిదిలోని కందూరు గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామిని సోమవారం అడ్డాకల్ సింగిల్‌విండో అద్యక్షులు మద్దూర్ జితేందర్‌రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకొన ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామలింగేశ్వర స్వామికి అభిషేకాలు నిర్వహించి నూతన సంవత్సరం మొదటి సోమవారంలో రైతులు, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం అధిక ప్రజలతో కిటకిటలాడింది.

మానవులకు సేవ చేయడం గొప్పవరం



మొక్కలు నాటుతున్న గురుజీ



దుప్పట్లు పంపిణి చేస్తున్న గురుజీ

సంస్దాన్ నారాయణపురం,జనవరి 01 ,మనం న్యూస్ : తోటి మానవులకు సేవ చేయాడం గోప్ప వరంమన్ని నందిగామా గురుజీ ఎస్ఎల్ఎన్ మూర్తి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మానవత్వం సేవ ట్రస్టు కార్యాలయని ప్రారంబించారు.ఈ సంర్బంగా నిర్వహించిన సమావేశంలో అయన మాట్లాడారు. మనవ సేవ చేయాడం మాదవ సేవ చేయాడం వంటిదన్నారు. అందరికి సాద్యపడదన్నారు. గట్టు శంకర్‌కు మాత్రమే సాద్యం మన్నారు. 2004లో గట్టు శంకర్ చౌటుప్పల్‌లో అమ్మా నాన్నా ఆశ్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పరు.ఆ ఆశ్రమ ప్రారంభానికి తాను వచ్చానన్నారు.దాతలు ఇచ్చే దనం వృదా కాకుండా ప్రజలకు అందజేస్తున్న గట్టు శంకర్‌ను అభినందించారు.ఈ సంర్బంగా మానవత్వం సేవ ట్రాస్టు చెర్మైన్ గట్టు శంకర్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఏట్లాంటి అవసరాలు వున్నా తమ ట్రాస్టును ఆశ్రయించాలని కొరారు.కన్న కొడుకులు అన్నం పెట్టకపోయిన తమ సంస్థ ఆశ్రయం ఇస్తుదన్నారు.దాతలు ఇచ్చే విరాళాలు ఒక్క రూసాయికూడా వృదా చేయాకుండా ప్రజలకే వినియోగిస్తానన్నారు. అనంతరం బిడిఎల్ ఉద్యోగులు ఏర్పాకున్న విన్నర్ పౌండేషన్ సమకూర్చిన రూ.24వేల విలువెనైా 150 దుప్పు గురుజీ చేతులమీదుగా గ్రామస్తులకు అందజేశారు.ఆదే విధంగా వృదులకు చేతి కర్రలు పంపిణి చేశారు. ఎస్ఎల్ఎన్ గురుజీ ట్రాస్టు నిర్వహన కోసం రూ.10వేలు, సర్పంచ్ ఏర్పుల అంజమ్మ రూ.5వేలు విలువెనైా చెక్కులను ట్రాస్టు చెర్మైన్ గట్టు శంకర్‌కు అందజేశారు.అంతక ముందు ఎస్ఎల్ఎన్ గురుజీ స్దానిక ప్రాచీన శివాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. రుద్రాక్షి మొక్కను నాట్యారు. సర్పంచ్ ఏర్పుల అంజమ్మతో కలిసి తహసిల్దార్ కార్యలాయం వద్ద రావి మొక్కను నాటారు. ప్రజలు కూర్చునేందుకు ట్రాస్టు ఏర్పాటు చేసిన సిమేంటు కుర్చిలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు వడ్డపల్లి రాములు, పల్లె శ్రీతారంరెడ్డి, ఇడుకుల సురక్షితం, మందుగుల బాలకృష్ణ,బిడిఎల్ ఆదికారులు, ట్రస్టు సిబ్బంది ఎండి రహింషరిఫ్, రాచకొండ రమేష్, పలువురు గ్రామస్తులు, వృదులు పాల్గోన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



24గంటల విద్యుత్ సరఫరాలో భాగంగా బోరు మోటర్ ఆన్‌చేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

- 24గంటలు విద్యుత్ సరఫరా
- వచ్చే ఖరీఫ్‌లో రైతులకు వ్యవసాయ ఖర్చులు
- మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట, మనం ప్రతినిధిః రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర విద్యుత్, దళిత అభివృద్ధి శాఖల మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం అర్ధరాత్రి చివ్వెంల మండలపరిధిలోని కుడకుడ గ్రామంలో ప్రభుత్వ ఎస్సి సంక్షేమ వసతి గృహంలో కొత్త సంవత్సర వేడుకలు విద్యార్థుల మధ్య కేక్‌కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలోని వ్యవసాయ బోరు వద్ద 24గంటల విద్యుత్ సరఫరా ప్రారంభోత్సవం చేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలుచేయడంలో కట్టుబడి ఉందన్నారు. రైతులకు విత్తనాలు, ఎరువులు ఖర్చులకు వచ్చే ఏడాది ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాలతో ఎకరాకు రూ.4వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. వ్యవసాయ బావుల వద్ద ఆటోమెటిక్ స్టార్టర్లను రైతులు స్వచ్చదంగా తొలగించుకోవాలని సూచించారు. రైతులను ఆదుకునేందుకు ఎల్లప్పుడు సిద్దంగా ఉన్నామని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేయడం ద్వారా మేడిగడ్డకు నీటిని తరలించి తద్వారా ఎస్సారెస్పి కాల్వల ద్వారా సూర్యాపేట, యాద్రాద్రి భువనగిరి జిల్లాలోని గ్రామాల్లో 2లక్షల 80వేల ఎకరాల భూమి సాగులోకి వస్తుందన్నారు. ఆయకట్టేతర ప్రాంతాల్లో వ్యవసాయ బోర్ల కింద రైతులు సాగుచేసుకోనున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వై. వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, కుడకుడ సర్పంచ్ గొడ్డెటి లింగమ్మసైదులు, జెడ్పిటిసి సభ్యురాలు రౌతు చౌక్కమ్మ నర్సింహ్మారావు, కో-ఆప్షన్ సభ్యుడు బాషా, ఉట్కూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడలో జోష్ తగ్గిన నూతన సంవత్సర వేడుకలు

- జనంతో కిక్కిరిసిన బేకరీలు, బార్లు, వైన్ షాపులు
- మాంసం దుకాణాల వద్ద రాత్రి వరకు హడావుడే
- రోడ్ల మీద తగ్గిన కేరింతలు
- పోలీసుల పహారాలో వేడుకలు







సిపిఐ కార్యాలయంలో నిర్వహిస్తున్న వేడుకలు, టిఆర్ఎస్ ఆధ్వర్యంలో, కైరల్లి పాఠశాల

మిర్యాలగూడ/మనం న్యూస్: నూతన సంవత్సరా స్వాగత వేడుకలకు ఈ మారు నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో జోష్ తగ్గింది. ఇప్పటి వరకు ప్రతి సంవత్సరం నూతన సంవత్సర వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకునే వారు. అర్థ రాత్రి అనంతరం బాణా సంచా ప్రేలుల్లు, యువత కేరింతలతో ప్రధాన రహదారులన్ని కలకల లాడుతూ కనిపించేవి. అయితే ఈ మారు అదుంకు భిన్నంగా పట్టణ ప్రజలు పోలీసుల పహారా వల్ల వేడుకలను అనుకున్నంత సంబరంగా జరుపుకోలేక పోయినట్లు పవురు అభిప్రాయ పడ్డారు. నూతన సంవత్సర వేడుకలను ఏవిధంగా నిర్వహి ంచాలి, ఏ విధంగా ఉండకూడదు అనే విషయం ముందుగానే ప్రకటిం చడంతో పాటు అందుకు తగ్గట్టుగానే మిర్యాలగూడ డివిజనల్ పోలీసు అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు కట్టుది ట్టమైన చర్యలు చేపట్టడంతో యువత, మందు ప్రియుల్లో కొంత నిరుత్సాహం కనిపింని కిచింది. 10గంటలకు మించి మద్యం దుకాణాలు తెరిచి ఉండరాదని, ఒంటి గంటకు బార్లు మూసి వేయాలని పోలీసు ప్రకటించిన ధరిమిల మందు బాబులకు నిరుత్సాహం కల్గింది. పది దాటిన తరువాత పట్టణంలో పలు ప్రాంతాల్లో ' డ్రంక్ అండ్ డ్రై' చేపడతా మని చెప్పడంతో మందు బాబులు, మద్యం సేవించిన యువత బయటకు వచ్చేందుకు జంకారు. పోలీసులు ఆదివారం రాత్రి పదిగంటల నుంచే రోడ్ల మీద పహరా కాయడంతో వేడుకలు అనుకున్నంత జోష్‌తో నిర్వహించలేదని పలువు తెలిపారు. అయితే ఉదయం నుంచే పట్టణంలోని స్వీట్లు, బేకరీల దుకాణాలు జనంతో కిక్కిరిసి కనిపించాయి. వైన్స్, బార్లల్లో మద్యం ప్రియుల హడాహుడి కనిపించింది. రక్షక దళ బృందాలు పలు ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ క్రింద పలు బండ్లను స్వాధీనం చేసుకున్నారు. భద్రత చర్యల పరిరక్షణలో మిర్యాలగూడ డిఎస్‌పి స్వయంగా పాల్గొని పరిస్థితిని సమీక్షించారు. ఏది ఏమైన కొని మధురజ్ఞాపకాలు, మరి కొన్ని చేదుజ్ఞాపకాలతో ప్రజలు పాత సంవత్సరం 2017కు ఘనమైన వీడ్కోలు పలికి నూతన సంవత్సరం 2018కి ఘన స్వాగతం పలికారు. అర్థరాత్రి హ్యాపీ న్యూయర్ అంటూ ఒకరి నొకరు ఆలింగనం చేసుకొని సంబరాలు జరుపుకున్నారు.టిఆర్ఎస్, కాంగ్రెస్, సిపిఐ, ఎఐవైఫ్, తెలుగుదేశం పార్టీల, కులసంఘాల, కార్మికసంఘాల, పాఠశాలల్లో, ఇండ్లల్లో ప్రజలు కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. పలు క్రైస్తవ ఆలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



తిరుమలగిరి, జనవరి 01, మనం న్యూస్ : మండల కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి యువత ఉల్లాసంగా గడుపుతూ కేక్‌లను కట్ చేసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. సోమవారం ఉదయమే మహిళలు, చిన్నారులు నిద్రలేచి ఇళ్ల ముందు అందమైన రంగు రంగుల ముగ్గులు వేశారు. ఇంటి యజమానులు, నూతన వస్త్రాలు ధరించి గ్రామాల్లోనున్న పలు ఆలయాలకు వెళ్లి ప్రత్యే పూజలు, అర్చనలు చేసి ఏడాది పొడవునా సూభిక్షంగా ఉండాలని భగవంతుడిని కోరుకున్నారు.

ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎంపిపి

తిరుమలగిరి, జనవరి 01, మనం న్యూస్ : ఎంపిపి కొమ్మినేని సతీష్ కుమార్ సోమవారం నల్లగొండలోని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ నివాసానికి వెళ్ళి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ అభివృద్దిలో అందరూ భాగస్వామ్యం కావాలని ప్రగతి ఫలాలు పొందాలని గాదరి కిషోర్ అభిలాషించారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌యస్ మండల పార్టీ అధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్ రెడ్డి, నరోత్తం రెడ్డి, శంకర్, త్రిశూల్ పాల్గొన్నారు.

ఎంపిపికి స్వీటు తినిపిస్తున్న ఎమ్మెల్యే గాదరి కిషోర్



ప్రగతి భవన్‌లో కొత్త సంబురం

నూతన సంవత్సరం సందర్భంగా హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో సోమవారం ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మంత్రులు, పోలీసు ఉన్నతాధికారులు





సీఎంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఉపసభాపతి పద్మాదేవేందర్ రెడ్డి దంపతులు



సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్



సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి



సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ సీఎం మహ్మద్ అలీ



సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న డీజీపీ మహేందర్‌రెడ్డి



.... మంత్రి తలసాని శ్రీనివాస్



.... మంత్రి జూపల్లి కృష్ణరావు



.... మహేందర్‌రెడ్డి

10
మంగళవారం
2 | జనవరి
2018
www.manamnews.com
మనం మార్గం

తెలంగాణ కాలాపానీ అని పిలిచే జైలు ఏది?

1. తూర్పు దేశాల్లో విప్లవ ప్రతీక అని ఎంఎన్ రాయ్‌ని ప్రశంసించిందెవరు?
1) స్టాలిన్ 2) లెనిన్
3) మావోత్సేటుంగ్ 4) చౌఎన్‌లై
2. రాజకీయాల్లో జోక్యం కల్పించుకున్న తొలి సిక్కు మత గురువు ఎవరు?
1) గురు తేజ్‌బహదూర్
2) గురు అంగద్ 3) గురు అర్జున్‌సింగ్
4) గురు గోవింద్‌సింగ్
3. కిందివాటిలో సరైన జత ఏది?
1) సర్ విలియం స్లీమన్ - థగ్గులను అణిచివేశాడు
2) కాంప్‌బెల్ - పాలెగాళ్లను అణిచివేశాడు
3) సర్ థామస్ హిస్లాప్ - పిండారులను అణిచి వేశాడు
4) పైవన్నీ సరైనవే
4. కలకత్తాలో టెలిఫోన్ ఎక్స్ఛేంజ్‌ను వైస్రాయ్ రిప్పన్ కాలంలో ఏ సంవత్సరంలో స్థాపించారు?
1) 1881 2) 1882
3) 1883 4) 1884
5. ఆర్కాట్‌ను రాబర్ట్ క్లైవ్ ఏ సంవత్సరంలో ఆక్రమించాడు?
1) 1752 2) 1754
3) 1756 4) 1757
6. గ్రంథాలయ గాంధీ అని ఎవరిని పిలిచేవారు?
1) బసవరాజు అప్పారావు
2) వెలగా వెంకటప్పయ్య
3) రావిచెట్టు రంగారావు
4) చెన్నాప్రగడ భానుమూర్తి
7. 1901లో వ్యవసాయదారులకు రుణాలు ఇవ్వడానికి వ్యవసాయ బ్యాంక్ స్థాపించాలని సూచించిన కమిటీ ఏది?
1) సర్ జేమ్స్ లయల్ కమిటీ
2) సర్ రిచర్డ్ స్ట్రాచీ కమిటీ
3) సర్ ఆంథోనీ మాక్‌డోనాల్డ్ కమిటీ
4) సర్ జాన్ ఉడ్ కమిటీ
8. రేడియో అన్నయ్య అని ఎవరిని పిలిచేవారు?
1) మాదాల వీరభద్రరావు
2) చిలుకూరి వీరభద్రరావు
3) న్యాయపతి రాఘవరావు
4) వెన్నెలకంటి రాఘవయ్య
9. భారత జాతీయ సైన్స్ కాంగ్రెస్‌ను కలకత్తాలో ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1908 2) 1910
3) 1912 4) 1914
10. స్వదేశీ సంస్థానాల రాజులకు వ్యక్తులను దత్తత తీసుకునే హక్కును బ్రిటిషర్లు ఏ సంవత్సరంలో కల్పించారు?
1) 1858 2) 1859
3) 1860 4) 1861
11. అఖిల భారత అభ్యుదయ రచయితల సంఘం తొలి సమావేశం (1943) తాపీ ధర్మారావు అధ్యక్షతన ఎక్కడ నిర్వహించారు?
1) తెనాలి 2) నూజివీడు
3) ప్రొద్దుటూరు 4) నంద్యాల
12. 1929లో నవజీవన్ ట్రస్ట్‌ను గాంధీజీ ఏ ప్రాంతంలో ఏర్పాటు చేశారు?
1) అహ్మదాబాద్ 2) చంపారన్
3) ఎరవాడ 4) పోర్‌బందర్
13. రజనీగంధ కవితా సంకలనం రాసినవారెవరు?
1) కాత్యాయనీ విద్మహే 2) వోల్గా
3) రాచపాళెం చంద్రశేఖరరెడ్డి
4) పాపినేని శివశంకర్
14. బ్రిటిషర్లకు వ్యతిరేకంగా ఖిల్లులు ఎవరి నాయకత్వంలో తిరుగుబాటు చేశారు?
1) సామ్ బిసాయ్ 2) సేవారాం
3) చిత్తర్‌సింగ్ 4) కన్హు
15. 1935లో భారత చరిత్ర కాంగ్రెస్ తొలి సమావేశం ఎక్కడ నిర్వహించారు?
1) పుణె 2) నాగ్‌పూర్
3) కటక్ 4) వారణాసి
16. 1921 ఫిబ్రవరి 8న సంస్థానాధీశుల మండలిని ఢిల్లీలో ప్రారంభించిందెవరు?
1) ఐదో జార్జి 2) ఆరో జార్జి
3) డ్యూక్ ఆఫ్ కనాట్
4) ప్రిన్స్ ఆఫ్ వేల్స్
17. ఖైదీల సౌకర్యాల కోసం 64 రోజులు దీక్ష చేసిన జతిన్‌దాస్ ఏ తేదీన మరణించారు?
1) 1928 మార్చి 23
2) 1928 ఏప్రిల్ 16
3) 1929 సెప్టెంబర్ 13
4) 1929 డిసెంబర్ 13
18. సర్వోదయ ఉద్యమం నాయకుడెవరు?
1) మినూమసానీ
2) జయప్రకాశ్ నారాయణ్
3) అచ్యుత్ పట్వర్ధన్
4) ఎంఎన్ రాయ్
19. 1932లో ఆంధ్రలో బీఏ ఉత్తీర్ణులైన తొలి మహిళ ఎవరు?
1) పొణకా కనకమ్మ
2) ఆచంట రుక్మిణి లక్ష్మీపతి
3) డొక్క సీతమ్మ
4) న్యాయపతి కామేశ్వరి
20. కిందివాటిలో సరైన జత ఏది?
1) రాజేంద్ర సింహజీ - ఆపరేషన్ పోలో
2) బట్లర్ కమిటీ - 1927
3) సూర్యసేన్ - మాస్టర్ దా
4) పైవన్నీ సరైనవే
21. అమృతసర్‌లోని స్వర్ణ దేవాలయ నిర్మాణం ఏ సంవత్సరంలో పూర్తయింది?
1) 1601 2) 1602
3) 1604 4) 1606
22. నిజాం రాజ్యం (హైదరాబాద్)లోకి ఆయుధాలను చేరవేసిన సిడ్నీ కాటన్ ఏ దేశస్థుడు?
1) జర్మనీ 2) ఆస్ట్రేలియా
3) ఇటలీ 4) పోర్చుగల్
23. రంగీలేరాజా అని ఏ మొగల్ రాజును పిలిచేవారు?
1) రెండో అక్బర్ 2) షా ఆలం
3) మహ్మద్ షా
4) రెండో బహదూర్‌షా
24. కార్మిక సంఘాలతో వామపక్షాన్ని రూపొందించడానికి భారత్ వచ్చిన బ్రిటిషర్ ఎవరు?
1) జార్జి రస్సెల్ 2) జార్జి ఎలిజన్
3) సర్ స్టాఫర్డ్ క్రిప్స్
4) ఎ.వి. అలెగ్జాండర్
25. ప్లాసీ యుద్ధం (1757) సమయంలో బెంగాల్ గవర్నర్ ఎవరు?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
హిస్టరీ

1) రాబర్ట్ క్లైవ్ 2) కార్టియర్
3) డ్రేక్ 4) వారన్ హేస్టింగ్స్
26. గాంధీజీ.. సబర్మతి ఆశ్రమం నుంచి ఎన్ని రోజులు యాత్ర నిర్వహించి, దండిలో ఉప్పు చట్టాలను ఉల్లంఘించారు?
1) 21 2) 23 3) 24 4) 26
27. ఏఐసీసీకి ఎన్నికైన తొలి తెలుగు మహిళ ఎవరు?
1) పొణకా కనకమ్మ
2) భారతీదేవి రంగా
3) దువ్వూరి సుబ్బమ్మ
4) దుర్గాబాయి దేశ్‌ముఖ్
28. కిందివాటిలో సరైన జత ఏది?
1) లాండ్ హోల్డర్స్ సొసైటీ - కలకత్తా
2) రామకృష్ణ మిషన్ - బేలూరు
3) గేట్‌వే ఆఫ్ ఇండియా - బొంబాయి
4) పైవన్నీ సరైనవే
29. లీడర్ పత్రిక స్థాపకుడెవరు?
1) డబ్ల్యూసీ బెనర్జీ
2) మదన్‌మోహన్ మాలవ్య
3) విఠల్‌బాయ్ పటేల్
4) మహ్మద్ ఇక్బాల్
30. నిషాన్- ఎ-పాకిస్తాన్ బిరుదు పొందిన ఏకైక భారతీయుడెవరు?
1) మహాత్మాగాంధీ 2) జె.బి.కృపలానీ
3) చరణ్‌సింగ్ 4) మొరార్జీ దేశాయ్
31. రెగ్యులేటింగ్ చట్టం - 1773 ప్రకారం భారత్‌లో ఈస్టిండియా కంపెనీ వ్యాపారం ఎన్ని ఏళ్లకు పరిమితం చేశారు?
1) 15 2) 20 3) 25 4) 30
32. కిందివాటిలో చివరగా జరిగిన చారిత్రక సంఘటన ఏది?
1) మీర్ ఉస్మాన్ అలీఖాన్ లొంగుబాటు
2) గోవా విముక్తికి ఆపరేషన్ విజయ్ నిర్వహణ
3) అల్లూరి సీతారామరాజు మరణం
4) క్రిప్స్ రాయబారం
33. సర్వెంట్స్ ఆఫ్ ద పీపుల్ సొసైటీ స్థాపకుడెవరు?
1) లాలాలజపతిరాయ్
2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) జార్జియాల్ 4) గోపాలకృష్ణ గోఖలే
34. రవీంద్రనాథ్ ఠాగూర్ గీతాంజలి గ్రంథాన్ని బెంగాలీ భాషలో ఏ సంవత్సరంలో ముద్రించారు?
1) 1910 2) 1911
3) 1912 4) 1913
35. మహాత్మాగాంధీ తన ఐదో కుమారుడిగా ఎవరిని ప్రకటించారు?
1) ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్
2) జి.డి.బిర్లా 3) పొట్టి శ్రీరాములు
4) జమ్నాలాల్ బజాజ్
36. హిందూ, ముస్లిం వాస్తు శైలిలో నిర్మించిన నిర్మాణం ఏది?
1) విఠలాలయం 2) పద్మమహల్
3) ముత్యాలశాల 4) బులంద దర్వాజా
37. 1914లో కలకత్తాలో నిర్వహించిన తొలి భారతీయ సైన్స్ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షుడెవరు?
1) శాంతిస్వరూప్ భట్నాగర్
2) జమ్నాలాల్ బజాజ్
3) ప్రఫుల్ల చంద్రరాయ్
4) అశుతోష్ ముఖర్జీ
38. షాజహాన్ పాలనా కాలంలో భారత్‌ను సందర్శించిన ఇటలీ యాత్రికుడెవరు?
1) నికోలాయ్ మనుక్సి
2) ట్రావెర్నియర్ 3) బెర్నియర్
4) నికోలోకోంటి
39. లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ జయంతిని అక్టోబర్ 11ను ఏ పేరుతో నిర్వహిస్తారు?
1) కుష్టువ్యాధి నిర్మూలన దినోత్సవం
2) జాతీయ సమైక్యత దినోత్సవం
3) ప్రజాస్వామ్య పరిరక్షణ దినం
4) కిసాన్ దినోత్సవం
40. బిపిన్ చంద్రపాల్ రాజకీయ గురువు ఎవరు?
1) బాలగంగాధర్ తిలక్
2) మహాదేవ గోవింద రనడే
3) డబ్ల్యూసీ బెనర్జీ
4) సురేంద్రనాథ్ బెనర్జీ
41. భరత ఖండంబు చక్కని పాడియావు.. అనే దేశభక్తి గేయాన్ని రాసిందెవరు?
1) కాశీనాథుని నాగేశ్వరరావు
2) చిలకమర్తి లక్ష్మీనరసింహం
3) రాయప్రోలు సుబ్బారావు
4) గురజాడ అప్పారావు
42. భారతదేశంలో మొదటి మహిళా న్యాయవాది ఎవరు?
1) లీలా శాంసన్ 2) టి.మీనాకుమారి
3) దుర్గాబాయి దేశ్‌ముఖ్
4) కార్నేలియా సొరాబ్జీ
43. నేతాజీ బోస్.. విమాన దుర్ఘటనలో తైపీ ప్రాంతంలో ఏ తేదీన అదృశ్యమయ్యారు?
1) 1946 ఆగస్టు 18
2) 1945 అక్టోబర్ 18
3) 1945 ఆగస్టు 18
4) 1946 నవంబర్ 16
44. తొలి తెలుగు పత్రిక సత్యదూత ఎక్కడ ప్రచురించారు?
1) మద్రాస్ 2) బెంగళూరు
3) బళ్లారి 4) కోయంబత్తూరు
45. హైదరాబాద్ రాజ్యంలో కామ్రేడ్స్ అసోసియేషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1939 2) 1941
3) 1943 4) 1944
46. దేశ తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ జయంతిని డిసెంబర్ 3న ఏ దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించారు?
1) యోగా దినోత్సవం
2) అమరవీరుల సంస్మరణ దినోత్సవం
3) కార్మిక దినోత్సవం
4) వ్యవసాయ విద్యా దినోత్సవం
49. సైనికత్వం, సామ్రాజ్యవాదం.. పెట్టుబడిదారీ వ్యవస్థకు జన్మించిన కవల పిల్లలు అని అన్నదెవరు?
1) బిపిన్ చంద్రపాల్
2) బాలగంగాధర్ తిలక్
3) లాలాలజపతిరాయ్
4) అరవింద ఘోష్
50. హైదరాబాద్ కంటింజంట్ సైన్యాన్ని ఏర్పాటు చేసినవారెవరు?
1) విలియం పామర్ 2) హెన్నీ రస్సెల్
3) హెచ్‌సీ బ్రిగ్స్ 4) కల్నల్ డేవిడ్‌సన్
51. త్యాగశీలి దొడ్డి కొమరయ్య ఏ తేదీన మరణించారు?
1) 1946 జూలై 4
2) 1946 ఆగస్టు 14
3) 1946 సెప్టెంబర్ 16
4) 1946 అక్టోబర్ 4
50. బ్రిటిషర్ల కాలంలో మద్రాస్‌లో కరణంను ఏమని పిలిచేవారు?
1) బనియా 2) తలవరి
3) దుబాసీ 4) కనకపిళ్లై
51. తెలంగాణ సాయుధ పోరాటం - దాని పాఠాలు రాసిందెవరు?
1) రావి నారాయణరెడ్డి
2) చండ్ర రాజేశ్వరరావు
3) పుచ్చలపల్లి సుందరయ్య
4) తరిమెల నాగిరెడ్డి
52. జనగణమన జాతీయగీతాన్ని ఏ జాతీయ కాంగ్రెస్ సమావేశంలో తొలిసారి ఆలపించారు?
1) 1911 కలకత్తా 2) 1916 లక్నో
3) 1917- కలకత్తా 4) 1920 నాగ్‌పూర్
53. తెలంగాణ కాలాపానీ అని పిలిచే జైలు ఏది?
1) వరంగల్ జైలు
2) మామనూర్ జైలు
3) నిజామాబాద్ జైలు
4) చంచల్‌గూడ జైలు
54. హైదరాబాద్‌లో విక్టోరియా మెమోరియల్ అనాథాశ్రమాన్ని ఎవరు స్థాపించారు?
1) మీర్ మహబూబ్ అలీఖాన్
2) సికిందర్ జా
3) మీర్ ఉస్మాన్ అలీఖాన్
4) అఫ్జల్ ఉద్దౌలా
55. ప్రాచీన కట్టడాల సంరక్షణ చట్టాన్ని కర్జన్ కాలంలో ఏ సంవత్సరంలో చేశారు?
1) 1901 2) 1902
3) 1903 4) 1904

సమాధానాలు

1) 2; 2) 3; 3) 4; 4)2; 5)1; 6) 2; 7) 3; 8) 3; 9) 4; 10) 3; 11) 1; 12)1; 13) 4; 14) 2; 15) 1; 16) 3; 17) 3; 18) 2; 19) 4; 20)4; 21) 3; 22) 2; 23) 3; 24) 2; 25) 3; 26) 4; 27) 1; 28) 4; 29)2 ; 30) 4; 31) 2; 32) 2; 33) 1; 34) 1; 35) 4; 36) 2; 37) 4; 38) 1; 39) 3; 40)4; 41) 2; 42) 4; 43) 3; 44) 1; 45)1; 46) 4; 47) 3; 48) 2; 49)1; 50) 4; 51) 3; 52) 1; 53) 2; 54)1; 55)4.

The synonym of unstinted is

MODEL QUESTIONS

Directions (Q.No. 1 - 5): Read each sentence to find out whether there is any grammatical mistake/ error in it. The error, if any, will be in one part of the sentence, mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

1. The World Book Fair (1)/ to be held from January 6 to 14 (2)/ here is having (3)/ a dominant green theme. (4)/ No error (5)

2. Public Works Department officials (1)/ stepped up the discharge from the dam (2)/ to recharge groundwater table, (3)/ improve water supply and meet irrigation need. (4)/ No error (5)

3. A three-judge Bench of Supreme Court on Friday dismissed a petition (1)/ for "one nation, one education board" (2)/ to end disparity in knowledge dissemination (3)/ during the formative years of a child. (4)/ No error (5)

4. While the government is moving ahead(1)/ to implementing mandatory hallmarking of gold, (2)/ which is likely to impart transparency to the jewellery sector, (3)/ several in the trade are resisting its execution.(4)/ No error (5)

5. Drinking water pipes made of stainless steel for transporting water (1)/ are not only after filtration good for health (2)/ but also stop leakage of potable water, (3)/ a precious commodity today. (4)/ No error (5)

Directions (Q.No. 6-10): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) People who believe in good luck are more optimistic, more satisfied with their lives, and have better moods.

B) Some encourage the belief in luck as a false idea, but which may produce positive thinking, and alter one's responses for the better.

C) In personality psychology, people reliably differ from each other depending on four key aspects: beliefs in luck, rejection of luck, being lucky, and being unlucky.

D) If "good" and "bad" events occur at random to everyone, believers in good luck will experience a net gain in their fortunes, and vice versa for believers in bad luck. Thus, a belief in good luck may actually be an adaptive meme.

E) According to this theory, one who ascribes their travails to "bad luck" will be found upon close examination to be living risky lifestyles.

F) Others feel a belief in luck has more to do with a locus of control for events in one's life, and the subsequent escape from personal responsibility.

6. What is the SECOND sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

7. What is the THIRD sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) E

8. What is the FOURTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) E 5) F

9. What is the FIFTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

10. What is the LAST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

Directions (Q.No. 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

11. Their bantering talk seemed ____, but in fact it masked an underlying ____.
1) hostile, antipathy
2) amicable, antagonism
3) jovial, assumptions
4) exasperating, frustrations
5) friendly, geniality

12. Iodine deficiency is ____ in these remote mountain regions; however, it is no longer ____ in the lowlands where iodized salt is available.
1) recorded, unusual
2) rare, sporadic
3) eradicated, common
4) endemic, prevalent
5) diagnosed, controlled

13. A sudden combustion broke ___ at the repository and forced the labourers to ____ the premises.
1) down, empty 2) out, evacuate
3) up, send 4) into, remove
5) even, vacate

14. The mission of cleaning up the Ganga will remain____ without first cleaning the Yamuna - the biggest ____of pollutants into the Ganga.
1) intact, provider
2) integral, supplier
3) vital, dealer
4) incomplete, contributor
5) prominent, trader

15. The Dutch environment is ___ for start-ups and the country ___ companies from all over the world.
1) conducive, attracts
2) favourable, resists
3) hopeful, denounces
4) hostile, draws
5) intimidating, magnetizes



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
జనరల్ ఇంగ్లీష్

Directions (Q.No. 16-20) Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.

The idea of holding the World Telugu Conference was first mooted during Sri P. V. Narasimha Rao's chief ministership. But the efforts could not succeed because of two movements. Afterwards Sri Jalagam Vengal Rao's ministry came into power. The government decided to hold the All India Telugu cultural conference to achieve the desired cultural unity. The All India Telugu cultural conference was held for a period of one week after the Ugadi Festival in 1974. Taking into account the enthusiasm that was manifest during the conference, it was decided to hold the First World Telugu Conference during the Ugadi Festival of 1975. Immediately the reception committee and various sub-committees were constituted and the work had been started in right earnest in the month of July 1974. Officials and non-officials, the ruling party and the opposition parties extended their **unstinted** cooperation in organizing the conference. The office of the reception committee started functioning under the guidance of the General Secretary in the Ravindra Bharathi auditorium in July 1974 itself. The Reception Committee was registered under Societies Registration Act. It was also decided to hold programmes like the following: processions, seminars, symposia, felicitations, cultural programmes, book publication, special postal stamp release, Telugus through the ages exhibition. Various sub-committees were asked to look after the planning and execution of these programmes. The expenditure was expected to be Rs. 30 lakhs. The state government released a special grant of Rs. 10 lakhs. It was decided to collect the rest of the money through advertisements, donations and cultural programmes by cine artistes. The government constituted the reception committees, the executive committee, 25 sub-committees and one coordination committee. To get the cooperation of Telugus in other states regional committees were also constituted. These regional committees were of great help in selecting the delegates to the conference, in organizing cultural programmes in those areas and in publishing souvenirs. The year 1975 was declared as the "Telugu Cultural Year" by the state government. Cultural festivals were conducted colourfully and enthusiastically at different places with the assistance of the Academies in the state to **arouse** enthusiasm among the people towards the ensuing First World Telugu Conference. The State Government had issued orders to sing the song "Ma Telugu Talliki Malle Poodanda" composed by Sri Sankarambadi Sundaracharlyulu, compulsorily, after "Vande Mataram" at all the public meetings from November 1. The publicity wing of the conference had published a number of articles for introducing the aims of the conference and the efforts being made for the success of the event. In this connection eight issues of "Telugu Vani", a renowned publication, were released once in ten days. Special supplements were brought out by many journals during the conference.

16. Which of the statements is true as per the passage?
a) The government decided to hold the All India Telugu cultural conference in order to reduce the differences.
b) The All India Telugu cultural conference was held for a period of one week preceding the Telugu New Year.
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

17. Identify the wrong statement.
1) The First World Telugu Conference was held after the Ugadi Festival in 1974.
2) Regional committees were of great help in selecting the delegates to the conference.
3) There was great cooperation between the ruling party and the opposition parties in organizing the conference.
4) The government set up several committees to organize the event.
5) Sub-committees were assigned the task of planning and execution of programmes.

18. Which of the statements is true as per the passage?
a) The state government had issued orders to sing Vande Mataram at all the public meetings from November 1, composed by Sri Sankarambadi Sundaracharlyulu.
b) Singing of 'Ma Telugu Talliki Malle Poodanda' at all the public meetings from November 1 was made obligatory.
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

19. The synonym of unstinted is:
1) Uncommitted
2) Apathetic 3) Casual
4) Generous 5) Lethargic

20. The antonym of arouse is:
1) Dampen 2) Awaken
3) Stimulate 4) Produce
5) Stir

Directions: (Q.No.21-23) Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.

21. This act was a signal to his victim's friends that he was someone to be <u>reckon with.</u>
1) reckoned with 2) reckon at
3) reckon for 4) reckoned too
5) No correction required

22. The language of Darwin was intelligible <u>to experts and non-expert like.</u>
1) to expert and non-experts likewise
2) to experts and non-experts like
3) to experts and non-experts alike
4) for expert and non-experts likely
5) No correction required

23. German leaders <u>denounced the attacks and pleaded for tolerance.</u>
1) denouncing the attacks and pleaded for tolerance
2) denounced the attacks and pleading by tolerance
3) denounced the attacks and pleads for tolerance
4) denounces the attacks and pleaded to tolerance
5) No correction required

KEY

1) 3	2) 4	3) 1	4) 2	5) 2
6) 5	7) 5	8) 3	9) 1	10) 4
11) 2	12) 5	13) 2	14) 4	15) 1
16) 4	17) 1	18) 2	19) 4	20) 1
21) 1	22) 3	23) 5		

డివిజన్ స్థాయి పోలీసులకు మిఠాయి పంపిణీ



పోలీసులతో రామినేని శ్రీనివాసరావు

కోదాడ,డిసెంబర్ 01 మనంన్యూస్ ః స్థానిక రామినేని ట్రాన్స్‌పోర్టు అధినేత కోదాడ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రామినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కోదాడ డివిజన్ స్థాయి పోలీసులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలు పంచి పెట్టారు.31 రాత్రి పోలీసులు శాంతి పరిరక్షణలో క్రమశిక్షణ కలిగి,నిమగ్నమై ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధి నిర్వహించినందుకు అందరిని అభినందిస్తున్నట్లు ఆయన తెలిపారు.మా అసోసియేషన్ తరుపున పోలీసులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి ఆట్ల రమణారెడ్డి,సీఐ రజితా రెడ్డి,రూరల్ సిఐ రవికుమార్, కోదాడ, చిలుకూరు, మునగాల, నడి గూడెం, అనంతగిరి,మేళ్లచెర్వు,చింతలపాలెం,ఎస్ఐలు,ఎఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసి టీఎస్‌సిపియస్‌యు రాష్ట్ర కార్యదర్శి నర్సింహారావు

నడిగూడెం,డిసెంబర్ 01 మనంన్యూస్ ః పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర జిల్లా విద్యుత్‌శాఖామంత్రిని జగదీశ్వర్‌రెడ్డిని టిఎస్‌సిపియస్‌యు రాష్ట్ర కార్యదర్శి గునకంటి నర్సింహారావు మంత్రికి వినతిపత్రం అందజేశారు.సోమవారం మంత్రిని కలిసి 2004 నుండి అమలు అవుతున్న నూతన పెన్షన్ విదానాన్ని(సిపియస్‌ను) రద్దు చేసి పాత పెన్షన్ విదానాన్ని అమలు పర్చే విదంగా ప్రభుత్వ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. నూతన పెన్షన్ విధానం వలన అనేక మంది ఉద్యోగులకు రక్తం వాటిల్లితుందని,కావున ప్రభుత్వం స్పదించి తమకు న్యాయం చేసే విధంగా ముఖ్యమంత్రికి తెలియజేయాలని తమ మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, నాగన్న,ప్రసాద్,దేవరాజు,ప్రవీణ్,సభ్యులు ఉన్నారు.

గౌడ ఉద్యోగస్తుల ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

నేరేడుచర్ల, జనవరి 1 మనం న్యూస్: నేరేడుచర్ల మండల కేంద్రంలో ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా గౌడు ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు కుక్కడం సైదులు గౌడ్ కేక్ కట్‌చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ ఎంచుకున్న రంగంలో ఇష్టపడి పనిచేస్తూ నలుగురికి ఆదర్శప్రాయంగా ఉన్నట్లైతే సంఘంలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. వెనుకబడ్డ వర్గాలకు చేయూతనివ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ ఉద్యోగ సంఘం ఉపాధ్యక్షులు కొండ వెంకటేశ్వర్లు గౌడ్, ప్రచార కార్యదర్శి రమేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బుడిగ వెంకటేశ్వర్లు గౌడ్, ఉద్యోగ సంఘ నాయకులు ఆంజయ్య గౌడ్, పిచ్చయ్యగౌడ్, నాగేశ్వర్‌రావు గౌడ్, జిల్లా గౌడ్ సంఘం ఉపాధ్యక్షులు బుడిగ జంగయ్యగౌడ్, మండల గౌడ సంఘం అధ్యక్షులు కోలగానా నారాయణ గౌడ్, మండల కార్మిక విభాగం అధ్యక్షులు కొండ రాములుగౌడ్, లింగయ్యగౌడ్, భరత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

తుర్కపల్లి, జనవరి 1 మనం న్యూస్:మండలంలోని ఇబ్రహింపూర్ గ్రామానికి చెందిన బురుగు సోమయ్య గత కొంత కాలంగా ఆనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు. వారి కుటుంబానికి తెలంగాణ పరిరక్షణ కన్వీనర్ కల్లూరి రామచంద్రారెడ్డి, కమిటి సభ్యులు 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటస్వామి, జి.యాదగిరి, నర్సింహ్మారెడ్డి, కృష్ణయ్య, ఇంద్రియ్య, కమలాకర్, కనకరాజు,సత్తయ్య,కొండల్, లక్ష్మణ్, సుకేందర్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం : ఎర్నేని వెంకటరత్నం



కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎర్నేని

కోదాడ,డిసెంబర్ 01 మనంన్యూస్ ః తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నాయకత్వంలో రాష్ట్ర విద్యుత్‌శాఖామాత్యులు గుంతకండ్ల జగదీశ్వ ర్‌రెడ్డి ఆశీస్సులతో రాష్ట్రంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ప్రవేశపెట్టిన సందర్భంగా కోదాడ టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర కార్యదర్శి ఎర్నేని వెంకటరత్నం పాల్గొన్ని పాలాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రం ప్రవేశపెట్టనంటువంటి పథకాలు తెలంగాణ రాష్ట్రం ప్రవేశపెట్టిందని రైతులకు ఉచితంగా నాణ్యమైన కరెంటు ప్రవేశపెట్టిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు, విద్యుత్‌శాఖామాత్యులు గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డికి దక్కుతుందని అని అన్నారు. రాబోయే రోజులలో రాష్ట్ర ముఖ్యమంత్రికి అందరూ సహకరించి టిఆర్ ఎస్ పార్టీకి అండగా ఉండాలని ఆయన అన్నారు. ఉచిత కరెంటు రైతులందరూ హర్షం వ్యక్తం పర్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ అంబడికర్ర శ్రీనివాస్‌రావు, రాయపూడి వెంకటనారాయణ, కొక్కు లక్ష్మీనా రాయణ,ఎస్‌కె మధార్(రెటైర్డ్ ఇఓఆర్‌డి) నారపురాజు,సుగుణాకర్,ప్రసాద్,రామిరెడ్డి,భాస్కర్, ముద్రా శ్రీనివాస్,సత్యానారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రార్థన దినాన్ని విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న కోఆర్డినేటర్ పాస్టర్ కె. మోతిలాల్

తిరుమలగిరి సాగర్ జనవరి 01, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర తరుపున హైద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ఈ నేల 5న నిర్వహించే ప్రత్యేక ప్రార్థన దినాన్ని విజయవంతం చేయాలని నాగర్జున సాగర్ నియోజకవర్గం నుండి క్రైస్తవులు బారిగా తరలిరావలని జీబీబీఎం కోర్డినర్ పాస్టర్ కె. మోతిలాల్ అన్నారు. సోమవారం యల్లాపురం తండలో పాస్టర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందరర్భంగా వారు మాట్లాడుతూ బంగారు తెలంగాణలో ప్రజలు సుఖసంతోషాలతో సుఖంగా ఉండాలనదే ఈ పార్ధన ముఖ్య ఉద్దేశం అన్నారు. క్రైస్తవులు అధిక సంఖ్యంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సాగర్ నియోజకవర్గం పాస్టర్స్ పేలోసిఫ్ కార్యదర్శి డెవిడ్ రాజ్, జె. చందు నాయక్, చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు.

రజకపోరు గర్జనను జయప్రదం చేయాలి



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న రవిబాబు

వలిగొండ, జనవరి 1 మనం న్యూస్: ఈనెల 7న హైద్రాబాద్‌లో జరుగు ఎస్సీ సాధన రజకపోరు గర్జనను విజయవంతం చేయాలని ఉమ్మడి జిల్లాల రజక సంఘం డైరెక్టర్ రవిబాబు కోరారు. సోమవారం మండల కేంద్రంలో రజక సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని, ఇంకా తదితర డిమాండ్లను పరిష్కరించాలని నిర్వహిస్తున్న ఈ పోరుగర్జనకు గ్రామ గ్రామం నుండి రజకులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ సమావేశంలో రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డపల్లి శ్యాం, శ్రీను, మండల అధ్యక్షులు సత్యానారాయణ, జహంగీర్, మైసోళ్ల చంద్రయ్య, మల్లేషం, శంకరయ్య, లక్ష్మీనర్సు, వెంకటేశం, ప్రశాంత్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగానికి 24గంటలు విద్యుత్ ఇవ్వడం పట్ల హర్షం

మిర్యాలగూడ టౌన్, జనవరి 1, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన 42 నెలల్లోనే రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు వ్యవసాయ రంగానికి నిరంతరాయంగా విద్యుత్ అందించేందుకు శ్రీకారం చుట్టి అన్నదాతల ఆశాజ్యోతి అయ్యారని తెలంగాణ రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకుడు అల్లుబెల్లి అమరేందర్ రెడ్డి సోమవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. జనవరి ఒకటవ తేదీ నుంచి 24గంటల కరెంట్ ఇచ్చి దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలబెట్టిన ఘనత కెసీఆర్‌ది అన్నారు. విద్యుత్‌పై ఆదారపడ్డ అన్ని రంగాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా జరుగనుందని తెలిపారు. రైతాంగానికి 24గంటలు విద్యుత్ ఇవ్వడం పట్ల సి.ఎం.కెసీఆర్‌కు, విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

కిక్కిరిసిన దేవాలయాలు



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

మిర్యాలగూడ /మనం న్యూస్: నూతన సంవత్సరం సందర్భంగా మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని పలు దేవాలయాలు సోమవారం భక్తులతో కిక్కిరిసిపోయాయి. నూతన సంవత్సరంలో తమ కుటుంబాలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ మహిళలు, పెద్దలు, పిల్లలు దేవాలయాలకు వెళ్ళి పూజలు నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రమైన గాయాలు



రోడ్డుపై గాయాలతో పడి ఉన్న స్టాలిన్

కోదాడక్రైమ్,డిసెంబర్ 01 మనంన్యూస్ ః మండల పరిధిలోని తమ్మరబండపాలెం గ్రామం దగ్గరిలో ఆగియున్న లారీని వెనుక నుండి బైక్‌పై వెళ్లుతున్న స్టాలిన్ లారీని డీకొనటంతో స్వల్పగాయాలైన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. శాంతినగర్ గ్రామా నికి చెందిన స్టాలిన్ సాయం త్రం టైమ్‌లో శాంతినగర్ నుండి కోదాడకు వస్తుండగా తమ్మర సమీపంలో ఆగియున్న లారీని డికొనటంతో బలమైన గాయాలై నాయి.మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆస్పుత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

గుండె పోటుతో మహిళ మృతి



నివాలర్పిస్తున్న నోముల నర్సింహ్మయ్య

తిరుమలగిరి సాగర్ జనవరి 01, మనం న్యూస్: తిరుమలగిరి మండల టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నాగేండ్ల వెంకట్‌రెడ్డి, నాగేండ్ల కృష్ణరెడ్డి మాత్రుమూర్తి అయిన నాగేండ్ల వెంకమ్మ (60) గుండె పోటుతో అదివారం రాత్రి మృతి చేందినది. అమో మృతి చేందడంతో టీఆర్ఎస్ నాగర్జున సాగర్ నియోజకవర్గ ఇంచార్జీ నోముల నర్సిం హ్మయ్య, టీఆర్ఎస్ జిల్లా నాయకులు ఎంసీ కోటిరెడ్డి లు వారి కుటుంబాని పరమశించారు. అమె మృతితో స్థానికు లు, నాయకులు తీవ్ర దిగ్బాందీ వ్యక్త చేశారు.



నూతన సంవత్సరం సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు సోమవారం హైద్రాబాద్‌లో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్ రెడ్డిని శుభాకాంక్షలు తెలిపారు

ఆత్మరక్షణకు కరాటే అవసరం



హుజూర్‌నగర్, జనవరి1 మనంన్యూస్ : ఆత్మరక్షణకు, ఆరోగ్యానికి ప్రతి ఒక్కరికి కరాటే అవసరమని జిల్లా రగ్బీ ప్రెసిడెంట్ అల్లం ప్రభాకర్‌రెడ్డి అన్నారు. కరాటే మాస్టరు రఘురామ్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ప్రజా భవన్‌లో కరాటే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు చదవుతో పాటు కరాటేను, సామాజిక సేవా కార్యక్రమాలను విద్యాస్థాయి నుంచే నేర్చుకోవాలన్నారు. స్థానిక ఏరియా ఆస్పత్రిలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కరాటే మాష్టారు యాదగిరి, వెంకటనారి, టీఆర్ఎస్ నాయకులు పచ్చిపాల ఉపేందర్, దుండిగల నారాయణ, ఎస్.డి మున్ను, పుల్లారెడ్డి, యాదగిరి, కృష్ణబాబు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా ఆటోమేటిక్ స్టాటర్లు తొలగించాలి



మాట్లాడుతున్న డివిజన్ కార్యదర్శి రమేష్

హుజూర్‌నగర్, జనవరి1 మనంన్యూస్ : వ్యవసాయానికి 24గంటల విద్యుత్ ఇస్తున్న సందర్భంగా రైతులు గతంలో వ్యవసాయ మోటార్లుకు ఏర్పాటు చేసుకున్న ఆటోమేటిక్ స్టాటర్లు స్వచ్ఛందంగా తొలగించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని డివిజన్ విద్యుత్ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు వీరేపల్లి మధుసూదన్‌రావు, పోతురాజు రమేష్ బాబులు అన్నారు. సోమవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులకు స్పెషల్ ఇంక్రిమెంటు ప్రకటించడం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ కు, విద్యుత్ శాఖామంత్రికి జగదీశ్వర్‌రెడ్డికి దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సమ్మయ్య, గిరిధర్, దొడ్డారపు జగదీష్‌కుమార్, భూతంవెంకన్న, వీరబాబు, ముత్యాలు, హఫీజ్, మహమ్మద్, వీరస్వామి, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య



కొండమల్లేపల్లి 01 జనవరి మనం న్యూస్:ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన ఓ బార్యను అమే ప్రియుడిని పోలీసులు జైలుకు పంపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సీఐ శివరాంరెడ్డి హత్య వివరాలను వెల్లడించారు. మండల పరిధిలోని చెన్నారం గ్రామ పంచాయతీ ఏపూర్ తండాలో గల నెల28న రమావత్ సోమా (33) భార్య భారతి చేతిలో హత్యకు గురయ్యాడు. దీంతో రంగంలో దిగిన పోలీసులు బారతిని తమ్మదైన శైలిలో విచారించగా ఆసక్తి గల విషయాలను వెల్లడించింది. భర్త సోమా కుమారుడు మహేష్‌తో కలిసి తండాలో జీవనం సాగిస్తున్న భారతి గత కొంత కాలంగా అదే తండాకు చెందిన రమావత్ శివ అనే వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుంది. ఈ విషయాన్ని పసిగట్టిన సోమా బార్య భారతిని పలుమార్లు మందలించాడు. అక్రమ సంబందానికి అడ్డుగా ఉన్నాడని ఎలాగైన భర్త సోమాను అడ్డుతొలగించుకొో వాలని నిర్ణయించుకుంది. హత్య జరిగిన రోజు రాత్రి మద్యం సేవించిన సోమా భార్య బారతి కుమారుడు మహేష్‌తో గొడవ పడి నిద్రకు ఉపక్రమించాడు. అదే సమయంలో ప్రియుడు శివ పోన్ చేసి బయటకు రమ్మ నడంతో బహిర్భూమికని వెళ్లిన భారతి ప్రి యుడు శివతో గడిపి అక్కడే భర్త సోమాను చంపడా నికి ప్లాన్ సిద్దం చేసుకున్నారు. అనం తరం అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో భారతి వద్దకు వచ్చిన శివ మంచంపై నిద్రి స్తున్న సోమాను గట్టిగా గొంతును నులమగా భార తి భర్త సోమా ముఖంపై బొంతను వేసి ఊపి రి ఆడకుండ చేసి చంపి వేసినారు. దీంతో భారతి ఆమే ప్రియుడు శివలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపిస్తున్నట్లు సీఐ తెలిపారు. ఈ కేసులో నేరస్తులు పట్టుబడటానికి కృషి చేసిన ఐడి పార్టీ సిబ్బంది హేమునాయక్, ప్రభాకర్, రవీందర్, నరేష్,సైదులులను సీఐ అభినందించారు. కార్యక్రమంలో కొండమల్లేపల్లి, గుడిపల్లి ఎస్ఐలు శంకర్ రెడ్డి, శ్రీనివాస్, ఏఎస్ఐ. తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



టీఆర్ఎస్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న శంకరమ్మ

హుజూర్‌నగర్, జనవరి1 మనంన్యూస్ : పాత సంవత్సరానికి వీడ్కోలు, కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పట్టణంలోని ప్రజలు నూతన సంవత్సర సంబురాలను ప్రశాంతంగా ఘనంగా నిర్వహించుకున్నారు. నూతన సంవత్స రం సందర్భంగా పట్టణంలోని పలు దేవాల యాలలో భక్తులతో కిటకిటలాడాయి. నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపు కోవడంలో పోలీసులు చేపట్టిన బందోబస్తును హర్షిస్తూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హర్షం ప్రకటించారు. టీఆర్ఎస్ కార్యాల యంలో నియోజకవర్గ ఇంఛార్జి కాసోజు శంకర మ్మ కార్యకర్తలకు స్వీట్లను పంపిణి చేశారు. శాఖా గ్రంథాలయంలో పాఠకుల సమక్షంలో గ్రంథాలయ ఛైర్మన్ నూతన సంవత్సర వేడు కలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్య క్షులు దేనుమకొండ రామరాజు, గ్రంథాలయ అధికారి మండవ వీరస్వామి, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కోలపూడి దయాకర్, రాయల వెంకటేశ్వర్లు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.



బీసీ సంఘం ఆధ్వర్యంలో వేడుకలు

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నేరేడుచర్ల, జనవరి 1 మనం న్యూస్: మండల కేంద్రంలోని టిఎస్‌యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో నేరేడుచర్ల, పాలకీడు, గరిడేపల్లి మండలాల సంఘ సభ్యులు సమావేశమై కార్యాలయంలో 2018 నూతన క్యాలెండర్, డైరీని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల, పాలకీడు, గరిడేపల్లి మండల అధ్యక్షులు వెంకటనర్సయ్య, పాండయ్య, నాగేశ్వరావులు క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్. అనిల్‌కుమార్, జిల్లా వెంకటేశ్వర్లు, డి.సైదులునాయక్, ఆర్ శ్రీనీయ్య, సిహెచ్ కృష్ణయ్య, వెంకటేశ్వర్లు, బుడిగ వెంకటేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



టీఎస్‌యుటిఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రొపెషనల్ కొరియర్స్ క్యాలెండర్ ఆవిష్కరణ

నేరేడుచర్ల, జనవరి 1 మనం న్యూస్: కొరియర్ రంగంలోనే ప్రొపె షనల్ కొరియర్స్ దేశంలోనే అగ్రభాగాన ఉందని నేరేడుచర్ల ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కుక్కడం సైదులు గౌడ్ అన్నారు. ప్రొపెషనల్ కొరియర్స్ స్థాపించి 30 సంవత్సరాలు పూర్తయిన సంద ర్భంగా రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. దేశ వ్యాప్తాంగా బ్రాంచ్‌లు ఏర్పాటు చేసుకొని వేలాది మందికి కల్పిస్తూ లక్షలాది మందికి సకాలంలో డ్యాకుమెంట్స్ అందివ్వడం అభినందనీయమని ఉపాధ్యాయులు బుడిగ వెంకటేశ్వర్లు, బుడిగ చంద్రయ్య, పోలగాని నారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వీరయ్యగౌడ్, కొండ వెంకటేశ్వర్లు, ముక్క రమేష్, కొండ రాము, ఎస్‌కె పాషా, బుడిగ పిచ్చయ్య, నాగేశ్వరావు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రొపెషనల్ కొరియర్స్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఉత్తమ్ కుమార్‌రెడ్డిని విమర్శించే స్థాయి మంత్రి జగదీష్‌రెడ్డికి లేదు

దామరచర్ల, జనవరి 1 మనం న్యూస్:కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఉత్తమ్ కుమార్‌రెడ్డిని విమర్శించే స్థాయి మంత్రి జగదీష్‌రెడ్డికి లేదని మండల పార్టీ అధ్యక్షులు పడిగపాటి కోటిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంత్రి జగదీష్‌రెడ్డి చేసిన వాఖ్యల హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు అనేక ఎత్తిపోతల పథకాలను రైతులకు అందించారని నేడు మంత్రి జిల్లాకు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే టీఆర్ఎస్ పార్టీ గల్లంతు కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు వెంకన్న, వెంకట్‌రెడ్డి, బాస్కర్, శ్రీనివాస్‌రెడ్డి, గోవింద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరంలో ఉన్నత లక్ష్యాలతో ముందుకుసాగాలి


కేకును కట్‌చేసి శుభాకాంక్షలు తెలుపున్న అడ్డగూడూరు యువకులు


నోముల నర్సింహ్మయ్యకు కేక్ తినిపిస్తున్న బ్రహ్మనందరెడ్డి

అడ్డగూడూరు జనవరి 01, మనంన్యూస్ : 2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2018 సంవత్సరానికి ప్రజలు ఘనస్వాగతం పలకడానికి యువత ఆదివారం రాత్రి నూతన లక్ష్యాలతో భవిష్యత్‌ను అధ్భుతంగా తీర్చిదిద్దుకునే ప్రయత్నాలు ప్రారంభించారు.ఈ నూతన సంవత్సరంలో అంతులేని ఆత్మవిశ్వాన్ని పెంపొందించుకుంటూ ఎదురయ్యే సవాళ్ళను అధిగమించి అద్భుత విజయాలు సాధిస్తామంటున్నారు.మండలంలోని యువతీ యువకులు నూతన సంవత్సరంలో తీసుకునే నిర్ణయాలు తమ ఆశయాలు,లక్ష్యాలలను మనంతో వెల్లడించారు.

అడ్డగూడూరులో



అడ్డగూడూరు జనవరి 01, మనంన్యూస్ : తెలంగాణ జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు మేడే రాజీవ్‌సాగర్ తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలకు 2018 నూతన శుభాకాంక్షలు సోమవారం రోజున తెలిపారు. 2018 సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన ఆకాక్షించారు.2018 సంవత్సరం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కంలిసి రావాలని ఆయన దేవున్ని ప్రార్థించారు. తుంగతుర్తిలోని అన్ని మండలాల ప్రజలకు 2018వ సంవత్సరం బాగా కలిసి రావాలని భగవంతుడిని ప్రార్థించారు.యువత ఉన్నత చదువుల కోసం పాటు పడాలని అన్నారు.అన్ని రంగాలలో యువత రాణించాలని నూతన సంవత్సరంలో ప్రజలు ఒకరికి ఒకరు సహకరించుకోవాలని అందరు ఆర్థికంగా ఎదగాలని ఆయన మనంతో కోరారు.

కోదాడలో

కోదాడ,డిసెంబర్ 01 మనంన్యూస్ ః స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ 2018లో కోదాడ ప్రజలు సుఖశాం తులతో ఉండాలని,పాడిపంటలు పండాలని అందరూ బాగుండాలని అన్నారు.కోదాడ ప్రజ లకు తెలుగుదేశం పార్టీ తరుపున శుభాకాంక్షలు తెలిపారు.కార్యకర్తల సమావేశంలో కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఓరుగంటి మైకు నాగుల్,బుచ్చి బాబు, చీమ నరేష్,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఫైలాన్ కాలనిలో

నాగార్జునసాగర్ (ఫైలాన్ కాలని), జనవరి 1 మనం న్యూస్:నాగార్జునసాగర్‌లోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సరంను పురస్కరించుకొని పెద్దవూర మండలం టీఆర్ఎస్ అధ్యక్షుడు కర్నె బ్రహ్మనందరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నోముల నర్సింహ్మయ్య కేక్ కట్‌చేశారు. స్వీట్లు పంచుకున్నారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. నేటి వ్యవసాయానికి 24 గంటలు నిరంతరంగా నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్న ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సాగర్ కన్వీనర్ వల్లపురెడ్డి, మహేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరులో

అడ్డగూడూరు జనవరి 01, మనంన్యూస్ : నూతన సంవత్సరాన్ని పురష్కరించుకొని యంఎస్ఎఫ్ గ్రేటర్ హైద్రాబాద్ ఇంచార్జి కొంగరి శంకర్‌మాదిగ టిఎమ్మార్పీయస్ వ్యవస్థాపలు వంగపల్లి శ్రీనివాస్‌మాదిగకు తన హైద్రాబాద్‌లోని తన సొంత భవనంలో సోమవారం రోజున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుతపుతూ బొకేను అందిచారు.బొకేను అందుకున్న వంగపల్లి శ్రీనివాస్‌మాదిగ కూడ వచ్చిన వారికి శుభాకాంక్షలు తెలిపారు.


కేక్ కట్ చేస్తున్న ఓరుగంటి ప్రభాకర్


వంగపల్లి శ్రీనివాస్‌మాదిగకు శుభాకాంక్షలు తెలుపున్న శంకర్‌మాదిగ

4వ వార్డులో


వేడుకలలో పాల్గొన్న చైర్మన్ శ్రీనివాస్

హుజూర్‌నగర్‌టౌన్, జనవరి1 మనంన్యూస్ ః పట్టణంలోని 4వ వార్డులో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నగర పంచాయితీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ హజరై కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ్ సర్వేక్షణ్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. నూతన సంవత్సరంలో మంచి ఆశయాలతో ప్రతి ఒక్కరు ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలరు రామిశెట్టి రజనీరవికుమార్, కంకణాల పుల్లయ్య, బాచిమంచి గిరిబాబు, చిట్యాల అమరనాధ్‌రెడ్డి, వేముల శ్రీనివాస్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

నిస్వార్థంగా ఆలోచించాలి

ప్రజలు స్వార్థ చింతన లేకుండా నిస్వార్థంగా పని చేయాలి.సమాజం అభివృద్ధి చెందినప్పుడే వ్యక్తిగా సంతోషించగల్గుతాం. అలా కాకుండా ఎవరికెనైా తనకు అప్పగించిన పనిని నిస్వార్థంగా చేయడం వల్ల తనతో పాటు తన చుట్టూ ప్రక్కల ఉన్నవారు సంంతోషంగా ఉండగల్గుతారు.



గూడెపు బాబు ఉస్మానియా యూనివర్సిటి యంపిడి స్టూడెంట్

బాధ్యతతో చేయాలి


యువత ఎంచుకున్న రంగాభివృద్ధికి 100 శాతం కృషి చేయాలి.యువకులు ఏఏ రంగంలో ఉన్నప్పటికీ ఆరంగంలో పనిచేస్తున్న వారు తమకు అప్పజెప్పిన పనిని బాధ్యతతో చేయాలి. నాకెం దుకులే భావనను వీడాలి. ప్రాక్టికల్‌గా జీవితంలో తాము ఎంచుకున్న రంగ అబివృద్ధికి కృషి చేసినప్పుడు ఆ రంగంలో మంచి ఫలితాలతో పాటు సమాజానికి అందించిన వారవుతారు. ఆ దిశలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలి.



ముప్పిడి పరుశరాములు పిజి స్టూడెంట్ గట్టుసింగారం

అవినీతిని అరికట్టాలి

సమాజం నుంచి అవినీతి దూరం కావాలి.అప్పుడే నిజమైన్న అభివృద్ధి సాధ్యవం లేకుంటే ఎన్ని సంవత్సరాలు గడిచిపోయినా ఫలితం ఉండదు.నేడు సమాజానికి అవినీతి ఓ చీడ పురుగులా తయారైంది.దాన్ని రూపుమాపడానికి ప్రతి ఒక్కరూ నడుంబిగించాలి. నాకెందుకులే అని ఊరుకుంటే సమాజం కూడా అభివృద్ధికి దూరంగా వెళ్ళిపోతుంది. నూతన ఆలోచనలతో యువత ముందుకు పోవాలి.



బాలెంల నరేష్ సిఆర్‌పి జిల్లా అధ్యక్షులు యాదాద్రి భువనగిరి

సీతారామ చంద్రస్వామి దేవాలయం

ఛైర్మన్‌గా ముడుంబై రంగచార్యులు

హుజూర్‌నగర్, జనవరి1 మనంన్యూస్ ః పట్టణంలోని శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి దేవాలయ చైర్మన్‌గా సోమవారం ముడుంబై రంగచార్యులు బాధ్యతలు స్వీకరించారు. సోమవారం రామాలయంలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి గుజ్జుల కొండారెడ్డి ఆధ్వర్యంలో ముడుంబై రంగచార్యులు ఆలయ కమిటి చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్బంగా రంగచార్యులు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధిని కృషి చేస్తానని, విశేష పండుగ దినాలలో దేవాలయానికి వచ్చే భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలగకుండా పూజా సేవలు అందేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ముడుంబై రామకృష్ణమ్మచార్యులు, రామలక్ష్మణచార్యులు, దామోదరాచార్యులు, నరసింహచార్యులు, రాఘవచార్యులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి

మిర్యాలగూడ /మనం న్యూస్: తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు కృషి చేయాలని పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాతూరి ప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక 18వవార్డులో పార్టీ జెండాను అవిష్కరించిన అనంతరం జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. కార్యకర్తలు స్థానిక సమస్యలపై అవగాహన పెంచుకొని వాటి పరిష్కారానికి ప్రయత్నించాలన్నారు. వార్డుల్లో మౌలిక వసతుల కల్పనలో మిర్యాలగూడ మున్సిపాలిటీ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రోడ్లు, డ్రైనేజీ, వీదిలెట్లు, పారిశుద్ద నిర్వాహణ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందన్నారు. ఆయా సమస్యలను మున్సిపల్ అధికారుల దృష్టికి తీసువెళ్లి పరిష్కారం అయ్యేవిధంగా చూడాలని తెలిపారు. సమావేశంలో వార్డు పార్టీ అధ్యక్షకార్యదర్శులు నరేందర్ రెడ్డి, కృష్ణ, ప్రతాప్, కొండలు, సూరి, మారయ్య, సత్యం, సైదులు, మహిళనాయకురాలు భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.


కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకరావడానికి ఐక్యంగా ముందుకు సాగాలి


సమావేశంలో మాట్లాడుతున్న స్కైలాబ్ తదితరులు.

మిర్యాలగూడ/మనం న్యూస్: రాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకరావడానికి ప్రతి ఒక్కరు ఐక్యంగా ముందుకు వెళ్లాల్సిన అవసముందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ధీరావత్ స్కైలాబ్ నాయక్ అన్నారు. సోమవారం మిర్యాలగూడ మండలం ఆలగడప గ్రాంలో పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పార్టీ పటిష్టతకు, అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త సైనికుని వలె పాని చేసి రానున్న ఎన్నికల్లో దేశం, రాష్ట్రంలో అధికారంలోకి తీసుకరావాలని కోరారు. రాష్ట్రంలో నియంత పాలన నడుస్తుందని, ఈ రాక్షసపాలనలో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. రైతులు, విద్యార్థులు, కూలీలు, యువకులు, ఉద్యోగులు ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఉన్నారని చెప్పారు. సమావేశంలో పిసిసి నాయకులు చిరుమర్రి కృష్ణ, పగడి రామలింగయ్య, దామరచర్ల జడ్‌పిటిసి శంకర్ నాయక్, పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ కరీం, కాకునూరి బసవయ్య, కాంతారెడ్డి, బిక్షమయ్య, మోహన్‌తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు

గరిడేపల్లి, జనవరి 1 మనం న్యూస్:నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని సోమవారం శివాలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంజన్‌రెడ్డి, చందురెడ్డి, సైదులు గౌడ్, పెండెం ముత్యాలు గౌడు, రాము తదితరులు పాల్గొన్నారు.


మ్యాచ్‌లో తలపడుతున్న తెలంగాణ పురుషుల జట్టు


మ్యాచ్‌లో తలపడుతున్న తెలంగాణ మహిళల జట్టు


తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ప్రగతి భవన్‌లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న శాట్స్ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి

చండీగఢ్‌పై తెలంగాణ గెలుపు

- తెలంగాణ మహిళల జట్టు ఓటమి
- జాతీయ సీనియర్ కబడ్డీ

హైదరాబాద్ క్రీడా ప్రతినిధి: 65వ జాతీయ సీనియర్ కబడ్డీ చాంపియన్‌షిప్ పురుషుల విభాగంలో చండీగఢ్‌పై తెలంగాణ జట్టు విజయం సాధించింది. సోమవారం గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో జరిగిన పురుషుల మ్యాచ్‌లో తెలంగాణ జట్టు 46-19 తేడాతో చండీగఢ్‌ను చిత్తు చేసింది. మ్యాచ్ ఆరంభంనుంచే చెలరేగి ఆడిన తెలంగాణ జట్టు సునాయసంగా ఈ మ్యాచ్‌ను గెలుచుకుంది. మరోమ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టు 50-18 తో వెస్ట్ బెంగాల్‌ను చిత్తు చేసింది. ఇతర మ్యాచుల్లో కర్ణాటక 75-09తో విదర్భపై, కేరళ 49-35 తో ఒడిషాపై, గుజరాత్ 48-26తో జమ్మూ-కశ్మీర్‌పై, ఢిల్లీ 55-32తో జార్ఖండ్‌పై, ఉత్తర్‌ప్రదేశ్ 48-17తో బీఎస్‌ఎన్‌ఎల్‌పై రాజస్థాన్ 42-38తో ఢిల్లీపై విజయాలు సాధించాయి. మధ్యప్రదేశ్ 36-36తో పంజాబ్‌తో డ్రా చేసుకుంది.

మరోవైపు జరిగిన మహిళల విభాగం మ్యాచ్‌లో తెలంగాణ జట్టు ఓటమిని చవీచూసింది. ఇక్కడ వెస్ట్ బెంగాళ్ 42-27 తేడాతో తెలంగాణ జట్టుపై విజయం సాధించింది.

తెలంగాణ-బిహార్ మ్యాచ్ డ్రా

తెలంగాణ-బిహార్‌ల మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఇక్కడ జరిగిన పురుషుల మ్యాచ్‌లో తెలంగాణ 32-32 బిహార్‌లు పాయింట్లతో డ్రా చేసుకున్నారు. మొదిటి అర్ధ బాగంలో భారీ ఆధిక్యంలో కనిపించిన తెలంగాణ జట్టు ద్వితియ అర్ధ బాగంలో మాత్రం పెలవ ఆటతో నిరాశ పరిచింది. మ్యాచ్‌ను దూకుడుగా ఆరంభించిన తెలంగాణ జట్టు ప్రత్యర్థిపై పూర్తి ఆధిపత్యాన్ని కనబర్చుతూ ముందుకు సాగింది. తొలి అర్ధ బాగం ఆట ముగిసే సమయానికి తెలంగాణ జట్టు 21-12 భారీ ఆధిక్యంతో ముగించింది. అనంతరం రెండో అర్ధ బాగం ఆటలో మాత్రం తెలంగాణ ఆటగాళ్లు చేతులు ఎత్తేశారు. తేరుకున్న ప్రత్యర్థి జట్టు తెలంగాణపై ఎదురుదాడికి దిగింది. దీంతో ఈ గేమ్‌లో భారీ తేడాతో వెనుకున్న బిహార్ జట్టు చివరికి తెలంగాణతో సమానంగా 32-32తో రెండో అర్ధ బాగంను ముగించింది. దీంతో ఇద్దరి మధ్య జరిగిన ఈ మ్యాచ్ తెలకుండా సమాప్తమైంది.

ప్రత్యేక వంటల పోటీని నిర్వహించిన


ఫుడ్ బజార్ జెన్ నెక్ట్స్

హైదరాబాద్: ఫ్యూచర్ గ్రూప్‌కు చెందిన ప్రముఖ హైపర్ మార్కెట్ చెయిన్, బహుళ ప్రజాదరణ పొందిన ఫుడ్ బజార్ జెన్ నెక్ట్స్ రుచికరమైన వంటకాలను ఇష్టపడే వారి కోసం నైపుణ్యాలను ప్రదర్శించేందుకై ఒక అవకాశాన్ని కలిగిస్తు చెఫ్ వారెవాతో ప్రసిద్ధి చేందిన ప్రముఖ చెఫ్ సంజయ్ తుమ్మ న్యాయ నిర్ణేతగా వ్యవహరించిన ఒక వంటల పోటీల కార్యక్రమాన్ని నిర్వహించింది. పంజగుట్టలోని ఫుడ్ బజార్ జెన్ నెక్ట్స్ వేధికగా ఈ పోటీలు జరిగాయి. అయితే ఈ పోటీల్లో 15 మంది పాల్గొనగా, మధురానగర్‌కు చెందిన శిల్ప మొదటి బహుమతి గెలుచుకున్నారు. రెండో బహుమతిని విజయ నిర్మల, మూడో బహుమతిని సుజాత గెలుచుకున్నారు.

అంబటి రాయుడుకు పగ్గాలు

సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీకు హైదరాబాద్ జట్టు ఎంపిక


అంబటి రాయుడు


అక్షత్ రెడ్డి


సిరాజ్

హైదరాబాద్ క్రీడా ప్రతినిధి: సౌత్ జోన్ ఇంటర్ స్టేట్ టి20 క్రికెట్ టోర్నమెంట్ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ కోసం హైదరాబాద్ జట్టును ఎంపిక చేశారు. సీనియర్ బ్యాట్స్‌మన్ అంబటి రాయుడుకు జట్టు పగ్గాలు అప్పజెప్పారు. విశాఖపట్నం వేధికగా ఈ టోర్నీ జనవరి 8 నుంచి 14 వరకు జరుగునుంది. 16 మందితో కూడిన జట్టును సోమవారం హెచ్‌సీఏ ప్రకటించింది.

జట్టు వివరాలు: 1) అంబటి రాయుడు (కెప్టెన్), 2) పి. అక్షత్ రెడ్డి (వైస్ కెప్టెన్), 3) తన్మయ్ అగర్వాల్, 4) బి. సందీప్, 5) ఎ.అశీశ్ రెడ్డి, 6) మహ్మద్ సిరాజ్, 7) ఎమ్. రవీ కిరణ్, 8) మెహ్‌దీ హస్సన్, 9) అకాశ్ భండారీ, 10) టి. రవీ తేజ, 11) సుమంత్ కొల్లా (వికెట్ కీపర్), 12) పి. రోహిత్ రెడ్డి (వికెట్ కీపర్), 13) పి. సాకేత్ సాయిరామ్, 14) ప్రజ్ఞయ్ ఓజా, 15) తనయ్ త్యాగరాజన్, 16) కార్తికేయ కాక్.

మేనేజర్: డి. కిషన్ రావ్, **కోచ్:** జె. అరుణ్ కుమార్, **ఫిజియో:** భీషమ్ ప్రతాప్ సింగ్, **ట్రైనర్:** నవీన్ కుమార్ రెడ్డి, **విడియో అనాలిస్ట్:** సంతోష్.



సేవాలాల్ గుడిని నిర్మించాలి

అమీర్‌పేట, జనవరి 1, మనం న్యూస్ః జూబ్లీహిల్స్ డివిజన్‌లోని ఫిలింనగర్‌లో బంజారాల ఆధాధ్యదైవమైన సేవాలాల్ మహారాజ్ గుడిని కట్టించాలని ఫిలింనగర్ 18 బస్తీలలోని గిరిజన సంఘం కోరింది. ఈ మేరకు సోమవారం ఖైరతాబాద్ ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. వారి వినతికి స్పందించిన ఎమ్మెల్యే ఆలయ నిర్మాణానికి సహాకారాన్ని అందజేస్తానని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సైనికులకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించాలి

- అమ్మిక రంగయ్య గౌడ్

హిమాయత్‌నగర్,జనవరి01,మనం న్యూస్: మాజీ సైనికులకు ఇళ్ల స్థలాలు కేటాయించి డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మించి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర మాజీ సైనికుల సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు అమ్మిక రంగయ్య గౌడ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీని కలిసి కేను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అమ్మిక రంగయ్యగౌడ్ బషీర్‌బాగ్‌లో విలేకరులతో మాట్లాడుతూ మాజీ సైనికులకు గత ప్రభుత్వాలు ఇళ్ల స్థలాలు చేటాయించినప్పటికిని లబ్ధిదారులకు ఇవ్వడంలో తీవ్ర జాప్యం జరిగిందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని మాజీ సైనికులకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



ఉపముఖ్యంమంత్రి మహమూద్ అలీకి శుభాకాంక్షలు తెలుపుతున్న అమ్మిక రంగయ్య



క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

అమీర్‌పేట, జనవరి 1, మనం న్యూస్ః రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ఉమామహేశ్వరరావు, ఎం.ఎస్.ప్రసాద్‌రావు, వి.వి.రావు, శివప్రసాద్, సలీమ్ జావేద్, దస్తగిర్ ఖాన్, లక్ష్మణరావు, సుధాకర్, రమేశ్‌కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు




నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్

నల్లగొండ టౌన్, జనవరి 1 మనం న్యూస్ : నూతన సంవత్సర వేడుకలను సోమవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ బంగళాలో కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ కేక్ కట్‌చేసి అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో జేసీ నారాయణరెడ్డి, డిఆర్ఓ ఖిమ్యా నాయక్, డిఈఓ చైతన్య జైన్, డిఆర్‌డిఓ ఆంజయ్య, జిల్లా జడ్జి తిరుమలరావు, మాడా పిడి నరోత్తమ్‌రెడ్డిలు పాల్గొన్నారు.

నూతన సంవత్సరం సందర్భంగా వివిద శాఖల అధికారులు, వివిద సంఘాల నాయకులు కలెక్టర్ గౌరవ్ ఉప్పల్‌కు అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు సుంకరి బిక్షం గౌడ్, రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి శ్రీనివాస్, కనగల్ మండల అధ్యక్షులు కాలం నారాయణరెడ్డిలు ఉన్నారు. పర్యావరణ వేత్త సురేష్ గుప్తా నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్‌కు, జేసీ నారాయణరెడ్డిలకు మొక్కలును ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

టిఎన్‌జియు ఆధ్వర్యంలో కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకట్‌రాంరెడ్డి, శ్రవణ్‌కుమార్‌లు ఉన్నారు. ఆంధుల పాఠశాల కార్యదర్శి చొక్కారావు కలెక్టర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తైక్వాండ్ కోచ్ ఎండి యూనుస్ కలెక్టర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

సుధాబ్యాంక్ నూతన వసుధ యాప్ ప్రారంభించిన మంత్రి



వసుధ యాప్‌ను ప్రారంభిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి



సుధాబ్యాంక్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

భానుపురి, జనవరి 1, మనంన్యూస్ః ఎన్నో ఏళ్లుగా ప్రజలకు అన్ని విధాలుగా సేవలు అందిస్తున్న సుధా బ్యాంక్ వారు నూతనంగా ప్రవేశపెడుతున్న వసుధ యాప్‌ను సోమవారం విద్యుత్, దళిత అభివృద్ది శాఖల మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 18సంవత్సరాలుగా ప్రజలకు ఎన్నో సేవలు సుధాబ్యాంక్ అందిస్తుందన్నారు. ఈ యాప్ ద్వారా చిన్న పొదుపు సంఘాల వారికి మంచి లాభం చేకూరుతుందన్నారు. ఈ ప్రతి ఒక్కరు తమ సెల్‌పోన్‌లల్లో డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. అనంతరం సుధాబ్యాంక్ క్యాలెండర్, ఈనెల 6,7,8 తేదీలల్లో సూర్యాపేట జిల్లాకేంద్రంలోని గాందీపార్క్‌లో నిర్వహించే త్యాగరాధోత్సవాల బ్రోకర్ ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో బ్యాంక్ చైర్మన్ మీలా సత్యానారాయణ, మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక ప్రకాశ్, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వై. వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్, నాయకులు బడుగుల లింగయ్యాయాదవ్, పెద్దిరెడ్డి రాజా తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పార్టీతోనే దేశాభివృద్ధి

యాదాద్రి భువనగిరి అధ్యక్షుడు పీవి శ్యాం సుందర్‌రావు



వలిగొండ, జనవరి 1 మనం న్యూస్ : బీజేపీ పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యమని యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షుడు పివి శ్యాం సుందర్‌రావు స్పష్టం చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా పేద ప్రజలకు ఎన్నోన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. పెద్దనోట్ల రద్దుతో నరేంద్ర మోదీకి భారీ స్పందన లభించిందని, గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా నేడు బీజేపీ ప్రభుత్వం సరికొత్త విధానాలను అమలు చేస్తోందని శ్యాంసుందర్ రావు పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలతో ప్రజల్లో రోజు రోజుకు ఆదరణ పెరుగుతుందని, 2019లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే గ్రామ గ్రామాన బీజేపీ పార్టీ బూతులను ఏర్పాటు చేసి పార్టీని పటిష్టం చేయడం జరిగిందని ప్రతి కార్యకర్త సైనికునిలా పనిచేస్తున్నారని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను పార్టీ కార్యకర్తలు ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ పార్టీ పుంజుకుంటోందని దీనికి నిదర్శనం ఇటీవల గుజరాత్, హిమాచల్ ప్రదేశ్‌లో జరిగిన ఎన్నికలేనని గుర్తుచేశారు.



మంత్రి జగదీశ్వర్ రెడ్డితో ఛైర్మన్, కౌన్సిలర్లు

పట్టణాభివృద్ధికి సహకరించాలి

○ మంత్రి జగదీశ్వర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న చైర్మన్ శ్రీనివాస్

హుజూర్‌నగర్, జనవరి1 మనంన్యూస్ : హుజూర్‌నగర్ పట్టణాభివృద్ధికి సహకరించాలని నగర పంచాయితీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ మంత్రి జగదీశ్వర్‌రెడ్డిని కోరారు. నూతన సంవత్సర వేడుకల సందర్బంగా మంత్రి జగదీశ్వర్‌రెడ్డికి సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులను మంజూరి చేసి అభివృద్ధికి చేయూత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తేజావత్ రవినాయక్, జడ శ్రీనివాస్, కంకణాల పుల్లయ్య, వల్లపుదాసు కృష్ణ, చింతకాయల రాము తదితరులు ఉన్నారు.

మంత్రి చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ

భానుపురి, జనవరి 1, మనంన్యూస్ః ఎన్నో ఏళ్లుగా నిషపక్ష పాతంగా వార్తలు రాస్తూ ప్రజల పక్షాన నిలుస్తున్న పత్రికల్లో నవతెలంగాణ ఒకటని మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. సోమవారం తన నివాసంలో నవతెలంగాణ నూతన క్యాలెండర్ ఆవిష్కరించి నవతెలంగాణ బృందానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో స్టాప్ రిపోర్టర్ ఎస్‌కె. జహీంగీర్, సూర్యాపేట డివిజన్ ఇంచార్జ్ బుక్క రాంబాబు, తుంగతుర్తి డివిజన్ ఇంచార్జ్ ఎం. వెంకట్‌రెడ్డి, నాయకులు గన్నారెడ్డి, బడుగుల లింగయ్యాయాదవ్ తదితరులు పాల్గొన్నారు.